**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :179 | బుధవారం, జనవరి 29, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2



రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు..

# 14 నెలల్లో అతిపెద్ద విజయం

**దావోస్‌లో 25 సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి**

**మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**కొందరు హైదరాబాద్‌పై అపోహలు సృష్టించేలా విష ప్రచారం చేశారు**

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీసేందుకు కుట్రలు చేశారు**

**భారీ పెట్టుబడులతో వారి కుట్రలు పటాపంచలయ్యాయన్న సీఎం**

**ఫార్ములా-ఈ వ్యవహారంలో డబ్బులు కొల్లగొట్టి లండన్‌లో పెట్టుబడులు పెట్టారని ఆరోపణ**

హైదరాబాద్: 'తమ అనుచరులు, తమ దగ్గరున్న అక్రమ నిధులతో తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్‌పై అపోహలు, అనుమానాలు సృష్టించేలా కొంతమంది విష ప్రచారం చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీసేందుకు కుట్రలు చేశారు. కానీ ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంచి రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతో ఈ కుట్రలు, కుతంత్రాలు పటాపంచలయ్యాయి. మేము అధికారం చేపట్టిన 14 నెలల్లో ఇదో పెద్ద విజయం. అమెజాన్ రూ.60 వేల కోట్లు, సన్ పెట్రోకెమికల్స్ రూ.45 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. మొత్తం 25 సంస్థలతో ఎంఓయూలు కుదిరాయి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో సహచర మంత్రులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవలి దావోస్, సింగపూర్ పర్యటనల్లో వచ్చిన పెట్టుబడుల వివరాలను వెల్లడించారు.


**ప్రవీణ్‌కుమార్‌ది బానిస మనస్తత్వం**

'మేము స్వరాష్ట్రం, స్వదేశం, విదేశాల్లోని వారి దగ్గరున్న సొమ్మును పెట్టుబడులుగా మార్చి ఇక్కడ పరిశ్రమలు పెట్టిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల ఆదాయంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల లభిస్తాయనే ఉద్దేశంతో దావోస్‌కు వెళ్లాం. కానీ ఫార్ములా-ఈ రేసు వ్యవహారంలో రాష్ట్ర ప్రజల సొమ్మును కొల్లగొట్టి విదేశాలకు తరలించారు. ఇక్కడి డబ్బులు తీసుకెళ్లి లండన్‌లో పెట్టుబడులు పెట్టారు..' అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టిన వారిపై తాము కేసులు పెట్టామని చెప్పారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో తనపై బీఆర్ఎస్ నేత

(మిగతా 2వ పేజీలో)

# బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇచ్చేలా చూడండి

## ::: టీడీపీ ఎంపీలకు చంద్రబాబు సూచన



**జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు**

**ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్**

**నేడు టీడీపీ ఎంపీలతో చంద్రబాబు సమావేశం**

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇచ్చేలా, రాష్ట్రంలోని ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించేలా చూడాలని టీడీపీ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఇవాళ ఉండవల్లి నివాసంలో చంద్రబాబు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రానికి వివరించి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టులు తీసుకురావాలని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం రూ.11,440 కోట్లు, నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ ప్రాజెక్టు కోసం రూ.14,000 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్లు, కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ కారిడార్లకు రూ.4,936 కోట్లు కేటాయించేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని ఎంపీలకు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని విస్తృతమైన సముద్ర తీరం మన రాష్ట్రానికే ఉందని, పోర్టుల నిర్మాణం ద్వారా దాన్ని సద్వినియోగం చేసుకుంటే పెద్ద ఎత్తున ఉపాధి లభించటంతో పాటు సంపద సృష్టి జరుగుతుందని సీఎం అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కొత్త రహదారులు రాష్ట్రానికి కేటాయించేలా, రహదారుల విస్తరణకు అనుమతులు వచ్చేలా ఎంపీలు పనిచేయాలని,

(మిగతా 2వ పేజీలో)



# రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం కనిపించడం లేదు

**అన్ని పార్టీలూ ఉండాలనే మేం కోరుకుంటున్నాం**

**విధానపరంగా కేంద్రంతో కొట్లాడుతూనే ఉంటాం**

**చెన్నై కాంక్లేవ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్: తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్షంగా ఏ పార్టీ కనిపించడం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతిపక్షం లేకపోతే ప్రజాస్వామ్యం లేదని, అన్ని పార్టీలూ ఉండాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. భావస్వేచ్ఛపై తమ ప్రభుత్వానికి విశ్వాసం ఉన్నందునే ఆయా పార్టీలు వారి సిద్ధాంతాలను ప్రచారం చేసుకునే అవకాశమిచ్చామన్నారు. చెన్నై వేదికగా మంగళవారం ప్రముఖ ఆంగ్ల పత్రిక 'విద్య'అంశంపై నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)

# షరియా వద్దు... లౌకిక చట్టం కావాలి

**ముస్లిం చట్టం ప్రకారమైతే**

**మహిళకు వారసత్వ ఆస్తిలో మూడో వంతుపైనే హక్కు**

**వారసత్వ చట్టమైతే మొత్తం పొందొచ్చు**


**'మత విశ్వాసం' లేకపోవడాన్ని కూడా హక్కుగా గుర్తించాలి**

**సుప్రీంలో ముస్లిం మహిళ పిటిషన్**



న్యూఢిల్లీ, జనవరి 28: ముస్లిం పర్సనల్ లా విషయమై సుప్రీంకోర్టులో ఆసక్తికరమైన కేసు నమోదయింది. తనకు షరియా చట్టం కాకుండా, భారతీయ వారసత్వ చట్టాన్ని వర్తింపజేయాలని కోరుతూ ఓ ముస్లిం మహిళ పిటిషన్ దాఖలు చేశారు. తాను ముస్లిం అయినప్పటికీ షరియా చట్టంపై విశ్వాసం లేనందున లౌకికవాద చట్టాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కేరళలోని అళప్పుజకు చెందిన 'కేరళ మాజీ ముస్లింలు' (ఎక్స్ ముస్లిం ఆఫ్ కేరళ) సంస్థ ప్రధాన కార్యదర్శి సఫియా పి.ఎం. ఈ పిటిషన్ వేశారు. మంగళవారం దీనిపై ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తాను అధికారికంగా ఇస్లాంను విడిచిపెట్టలేదని, కానీ విశ్వాసం లేదని సఫియా తన పిటిషన్‌లో పేర్కొన్నారు. 'విశ్వాసం లేకపోవడాన్ని' కూడా మత స్వేచ్ఛగా గుర్తించాలని కోరారు. ముస్లిం పర్సనల్ లా అంటే ఇష్టం లేని వారికి భారతీయ వారసత్వ చట్టం-1925 వర్తించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. షరియా చట్టం ప్రకారం తండ్రి ఆస్తిలో కేవలం మూడో వంతు మాత్రమే మహిళలకు వస్తుందని తెలిపారు. అదే వారసత్వ చట్టం

(మిగతా 2వ పేజీలో)



# 'రైతుబంధు' రద్దుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర

**ఎన్నికలప్పుడు మాత్రమే ఇస్తున్నారు**

**స్థానిక ఎన్నికల తర్వాత పథకం రద్దు చేస్తారు**

**రుణ మాఫీలో 25% కూడా పూర్తికాలేదు**

**బోనస్ విషయంలోనూ మోసం చేశారు**

**అన్నదాతలూ కాంగ్రెస పార్టీని నిలదీయండి**

**100% మాఫీ అయితే రాజకీయ సన్యాసం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

# రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు.. 14 నెలల్లో అతిపెద్ద విజయం

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంపై ఆయన స్పందించారు. తనపై ఫిర్యాదు చేసిన ఆయనది బానిస మనస్తత్వం అని, ఏదో ఒకరోజు ఆయన బానిస సంకెళ్లు తెంచుకోవాలని సూచించారు.

**అమీర్‌పేట సెంటర్‌లో జరిగితేనే ఒప్పందమా?**

'రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే వారికి అక్కసు, కడుపులో మంట ఎందుకు? మేము ఎక్కడో ఓ చోట విఫలమైతే చూసి పైశాచిక ఆనందం పొందాలనేదే వారి ఉద్దేశం. మహారాష్ట్రలోని రిలయన్స్ ఇండస్ట్రీతో ఆ రాష్ట్ర సీఎం దావోస్‌లో ఒప్పందం చేసుకుంటే ఎవరూ ప్రశ్నించలేదు. కానీ తెలంగాణలోని (మేఘా) కంపెనీతో మేము దావోస్‌లో ఒప్పందం చేసుకుంటే ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ అమీర్‌పేట సెంటర్‌లో జరిగితేనే ఒప్పందమా? శ్వేతపత్రం అంటే ఏమిటో తెలియకుండా దాన్ని విడుదల చేయాలంటున్నారు. అన్ని ఒప్పందాల వివరాలు, ఫోటోలను కూడా ఇచ్చాం. అవే శ్వేతపత్రం. కొత్తగా తీసుకువచ్చిన ఎనర్జీ పాలసీలో ఓపెన్ యాక్సెస్ విధానంలో విద్యుత్ కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించడంతో డేటా సెంటర్ల ఏర్పాటుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి..' అని సీఎం తెలిపారు. 'పెళ్లి చూపులు అయ్యాయి. లగ్న పత్రిక రాసుకున్నం. మిగతా కార్యక్రమాలు ముందు ఉన్నయి.' అని వ్యాఖ్యానించారు. 'తెలంగాణ తలసరి ఆదాయంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. అలాగే దేశంలోనే అత్యధిక ఆదాయం కలిగిన రాష్ట్రంగా తెలంగాణ మారాలి. రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఎకనామీకి తీసుకెళ్లాలని నిరంతరం కృషి చేస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు తెచ్చి ఆదాయంలో అగ్రస్థానంలో పెడతాం..' అని రేవంత్ చెప్పారు.

**ఇటీవల అటెన్షన్ సీకింగ్ అనే జబ్బు కనిపెట్టారు**

'ఈ మధ్య పరిశోధనలో అటెన్షన్ సీకింగ్ డిజార్డర్ అనే ఒక కొత్త జబ్బు కనిపెట్టారు. ఎక్కడైనా పెళ్లికి వెళ్లినప్పుడు అటెన్షన్ అంతా పెళ్లి పిల్లగాడిపైనే ఉండటం చూసి.. తానే పెళ్లి పిల్లగాడినైతే బాగుండని, ఎక్కడైనా సావుకు పోయినప్పుడు శవయాత్ర జరుగుతుంటే తానే శవాన్ని అయితే ఇంకా బాగుండు అని ఆ జబ్బుతో బాధపడేవారికి ఉంటుంది..' అంటూ బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబు వ్యాఖ్యలపై నో కామెంట్**

పెట్టుబడుల కోసం దావోస్‌కు వెళ్లరంటూ ఏపీ సీఎం చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై స్పందించేందుకు ముఖ్యమంత్రి నిరాకరించారు. పెట్టుబడులే కాకుండా ప్రపంచం ఏ విధంగా ముందుకు వెళ్తుందో తెలుసుకునేందుకు అక్కడికి వెళ్తామని అన్నారు.

**సింగపూర్‌తో కలిసి పనిచేస్తాం..**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సిలబస్, అధ్యాపకులకు శిక్షణ, స్టూడెంట్స్




ఎక్స్ఛేంజీతో పాటు ఆర్థిక అంశాలపై సింగపూర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)తో ఎంఓయూ చేసుకున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సాంకేతిక నైపుణ్యాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. సింగపూర్ విదేశాంగ, పెట్టుబడుల మంత్రులకు.. మూసీ ప్రక్షాళన, యువతలో నైపుణ్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు సీఎం వివరించగా, వారు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని శ్రీధర్‌బాబు చెప్పారు.

**కార్యాచరణ దశలో 17 ప్రాజెక్టులు**

'గత ప్రభుత్వం 2022%-%23లో దావోస్‌లో రూ.20 వేల కోట్ల ఒప్పందాలు చేసుకుంటే మేము గత ఏడాది జనవరిలో రూ.40 వేల కోట్ల ఒప్పందాలు చేసుకున్నాం. 14 కంపెనీలతో 18 ప్రాజెక్టులకు ఎంఓయూలు చేసుకోగా, 17 ప్రాజెక్టులు కార్యాచరణ దశలో ఉన్నాయి. 10 ప్రాజెక్టుల నిర్మాణ పనులు 60%-%70 శాతం పూర్తయ్యాయి. మరో 7 ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయి. తాజాగా రూ.1,78,950 కోట్లు, జూరిక్‌లో మరో రూ.4 వేలు కోట్లు కలిపి మొత్తం రూ.1,82,950 కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంఓయూలు చేసుకున్నాం..' అని వివరించారు. విలేకరుల సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇచ్చేలా చూడండి

విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం, విదేశాల్లో అమలవుతున్న ప్రాజెక్టులు, పాలసీలపై ఎంపీలు అవగాహన పెంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడతాయో అధ్యయనం చేసి రాష్ట్రంలోని సంబంధిత మంత్రులకు ఎంపీలు తెలియజేయాలన్నారు. గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు గేమ్ ఛేంజర్‌లా పనిచేస్తుందని, అది పూర్తయితే రాష్ట్ర రైతాంగానికి పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. సముద్రంలో వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రంలో కరవు నివారణ చేయవచ్చన్నారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12 వేల కోట్లు ఇచ్చిందని... ప్రాజెక్టు శరవేగంగా పూర్తి చేసి దాని ఫలాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**నూతన ప్రాజెక్టుల సాధనకు కృషి చేయండి**

రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుతోపాటు నూతన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం సూచించారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్, రేణిగుంట-గూడూరు, కోటిపల్లి-నర్సాపూర్, కడప-బెంగళూరు తదితర ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసేలా బడ్జెట్‌లో అవసరమైనన్ని నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలకు చంద్రబాబు తెలిపారు.

ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో సమన్వయం చేసుకొని విజన్ డాక్యుమెంట్లు సిద్ధం చేయాలన్నారు. ఎమ్మెల్యేలతో, నియోజకవర్గ నేతలతో సమన్వయం చేసుకోవాలని, కలిసికట్టుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉపాధిహామీ వంటి పథకాలకు అనుమతులు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలతో సంప్రదించి కేటాయించాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేటప్పుడు జీఎస్టీ లేకుండా చూడాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రస్తావించగా... సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లు 2024 జాయింట్ పార్లమెంట్ కమిటీకి వెళ్లడానికి టీడీపీ ఎంపీల కృషే కారణమని, బిల్లుకు 14 సవరణలు ఆమోదించగా ఇందులో 4 టీడీపీ ప్రతిపాదించినవే అని టీడీపీ పార్లమెంటరీ నేత కృష్ణదేవరాయలు చెప్పారు.

## రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం కనిపించడం లేదు

కాంక్లేవ్‌లో పాల్గొన్న భట్టి పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో భట్టి ఏమన్నారంటే... ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో రాజకీయంగా మేం చేసిందేమీ లేదు. ప్రజాధనం దుర్వినియోగమైందన్న ఆరోపణల మేరకు నాటి మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదై విచారణ జరుగుతోంది. ఈ అంశంలో ఎవరైనా విచారణ సంస్థల ముందుకొచ్చి వారి అభిప్రాయాలను చెప్పొచ్చు. ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థలపై మాకు నమ్మకం ఉంది. భారత రాజ్యాంగంపై అచంచల విశ్వాసం ఉంది. కేంద్ర ప్రభుత్వంతో సంబంధాలు బలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వంగా మేం కోరుకుంటున్నాం. అయితే, విధానపరమైన అంశాలపై కొట్లాడుతూనే ఉంటాం. స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రచారం చేసేందుకు గాంధీజీ యంగ్ ఇండి యా పత్రికను స్థాపించారు. ఆ పత్రిక స్ఫూర్తితోనే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసుకుని లక్షల్లో వస్తున్న విద్యార్థుల్లో ఎంఎన్‌సీలు ఆశిస్తున్న నైపుణ్యాలు ఉండటం లేదు. దీంతో ఉపాధి కష్టతరమవుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్కిల్స్ వర్సిటీని స్థాపించాలని నిర్ణయం తీసుకున్నాం. పాత లేత్ మెషీన్లతో ఉన్న ఐటీఐలను కంప్యూట ర్ యుగానికి అనుగుణంగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలోని 65 ఐటీఐలను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. విద్యపై పెట్టుబడితో గొప్ప మానవ వనరులను ఉత్పత్తి చేయొచ్చు. ఈ వనరుల ద్వారా రాష్ట్రానికి సంపద చేకూరుతుంది. అందుకే ఈ ఏడాది బడ్జె ట్‌లో విద్యకు రూ.21వేల కోట్లు కేటాయించాం. అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో ప్రైవేటు విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్న ఫీజు దోపిడీపై విచారణ జరిపి చర్యలు చేపట్టేందుకే రాష్ట్రంలో విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. తెలంగాణలో ఇల్లు లేకుండా ఏ ఒక్కరూ మిగిలిపోకూడదు. విద్యా సౌకర్యం అందకుండా ఎవరూ బాధపడకూడదు. ఉపాధి లేదనే భావన ఎవరికీ కలగకూడదు. ఈ లక్ష్యాలతోనే ముందుకెళ్తున్నాం. రాష్ట్ర సంపదను అర్హులైన పేదలకు పంచడమే మా లక్ష్యం.

## షరియా వద్దు... లౌకిక చట్టం కావాలి

ప్రకారమయితే తన తండ్రి ఇంకా ఎక్కువ వాటా ఇచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. షరియా చట్టం ప్రకారం ముస్లిం మతం నుంచి బయటకు వస్తే తండ్రి ఆస్తిలో ఎలాంటి వాటా కూడా రాదని తెలిపారు. ఒకవేళ తాను అధికారికంగా ముస్లిం మతం నుంచి బయటకు వస్తే తన ఏకైక కుమార్తెకు ఎలాంటి ఆస్తి దక్కదని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి వస్తే ఏమి చేయాలన్నదానిపై చట్టంలో నిబంధనలు లేవని కోర్టు దృష్టికి తెచ్చారు. తనకు ఎలాంటి మతం, కులం లేదంటూ అధికారిక ధ్రువ పత్రాలు తీసుకొచ్చినప్పటికీ తన కుమార్తెకు ఆస్తి సంక్రమించే అవకాశంలేదని తెలిపారు. దాంతో భారతీయ వారసత్వ చట్టంలో ముస్లింలకు మినహాయింపులు ఇస్తూ ఉన్న నిబంధనల చెల్లుబాటును సవాలు చేయాల్సిన పరిస్థితి ఎదురయింది. ఆ మేరకు పిటిషన్‌ను సవరించి సమర్పించేందుకు సఫియాకు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. కేంద్రం తరఫున కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది. మే 5తో ప్రారంభమయ్యే వారంలో తదుపరి విచారణ జరుపుతామని తెలిపింది.

## 'రైతుబంధు' రద్దుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర

నల్లగొండ, జనవరి 28 : "రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. అందుకే రైతుభరోసాను ఎన్నికలప్పుడు మాత్రమే ఇస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలయ్యాక రైతుబంధును రద్దు చేస్తారు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్‌తో మంగళవారం నల్లగొండలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు మహాధర్నాలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రైతులు నాట్లు వేసే సమయంలోనే రైతుబంధు వచ్చేదని, కానీ రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఎన్నికలప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే 2023 యాసంగి కోసం రూ.7,600కోట్ల రైతుబంధు నిధులు ఇస్తుంటే, ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసి ఆపించిన రేవంత్‌రెడ్డి, ఆ డబ్బులనే పార్లమెంట్ ఎన్నికల ముందు విడుదల చేశారని విమర్శించారు. ఆ తర్వాత ఈ వానాకాలంలో రైతుబంధు ఎగ్గొట్టారని, ఇప్పుడు మళ్లీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు రైతుభరోసా వేస్తామంటున్నారని దుయ్యబట్టారు.





**డాగురే ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోషియేషన్ ప్రెసిడెంట్ అభ్యర్థి మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి, సెక్రటరీ అమర్నాథ్ రెడ్డి, రూరల్ సెక్రటరి కుళ్ళాయప్ప, ట్రెజరీ అనీఫ్ రాజా, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి బుధవారం 29న B ప్యానల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరుతున్నాము.**





## పామిడి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి చూపిస్తాం

### -కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్,పూజారి లక్ష్మీదేవి

జనసముద్రం న్యూస్ జనవరి 28 ( పామిడి )పామిడి ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్,డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి,నూతన కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్, మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పామిడి ఇంచార్జ్ గుమ్మనూర్ ఈశ్వర్ సహకారంతో కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి కి అన్ని విధాలుగా అభివృద్ధి చేయుటకు కమిటీ సభ్యులు గా సిద్ధంగా ఉన్నాము. అందుకు ఆసుపత్రి కావాల్సిన కొరత ఏమైనా ఉంటే ఆసుపత్రి చైర్మన్ కు చెప్పి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని మీడియా సమావేశంలో చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్, శివ కార్తీక్ రెడ్డి, చిలకల రాజగోపాల్, పూజారి లక్ష్మీదేవి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాంఅంటు తెలియజేశారు.



## మట్లి వారి వలీమా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనవరి,28 జనసముద్రం

మంగళవారం మధ్యాహ్నం రాయచోటి పట్టణం ఆఫ్జల్ ఫంక్షన్ హాల్లో జరిగిన రాయచోటి పట్టణం మహబూబ్ నగర్ వాస్తవ్యులు జనాబ్ మట్లి రహీమ్ ఖాన్ గారి కుమారుడు ఇస్మాయిల్ ఖాన్ వలీమా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు



## మాతా శిశు మరణాలు తగ్గించాలి

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 28

మాతా శిశు మరణాలు తగ్గించాలని అన్నమయ్య జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి రమాదేవి పేర్కొన్నారు.నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోనంపేట, లక్కిరెడ్డిపల్లె సెక్టార్ల పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75 అంగన్వాడీ కేంద్రాలలో కార్యకర్తలకు పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్ లో నమోదు చేయవలసిన ఇండికేటర్స్ ఏస్.ఎన్.పి లో భాగంగా టి హెచ్ ఆర్ శాతం తక్కువగా ఉందని 100 శాతానికి పెంచాలని కార్యకర్తలకు సూచించారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరుచుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న ప్రతిది యాప్ లో పొందుపరచాలన్నారు. పిల్లలు నైపుణ్యత పెరగడానికి నీతి అయోగ్ వారు శరీర భాగాలు,ఒకట్లు, తెలుగు మరియు ఇంగ్లీష్ అక్షరాల రంగుల చాట్లను అందజేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య,సిడిపివో పద్మావతి,నీతి అయోగ్ ఏవిపి అధికారి వెంకటరామిరెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్లు దాధ్బి,తులసమ్మ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించండి

### - మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె జానసముద్రం న్యూస్ జనవరి 28

ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్యలపై దృష్టి సారించి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి రెవిన్యూ సిబ్బందికి సూచించారు.జాంద్రపల్లి లో ఓ మహిళ స్థలాన్ని పక్కన ఉన్నవారు ఆక్రమించారని తమ దృష్టికి వచ్చిందని, అయినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మహిళ ఆవేదన వ్యక్తం చేసిందని వెంటనే జాంద్రపల్లెలో ఉన్న మహిళా స్థలాన్ని ఆక్రమించిన వారి నుంచి ఇప్పించాలని ఆదేశించారు.అలాగే మూడు నెలల కిందట ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ లో వచ్చిన అర్జీలు సమస్యలు ఎన్ని పరిష్కరించారని రెవెన్యూ సిబ్బందిని అడిగారు. అక్రమనకు గురైన ఫ్రీ హోల్డ్ భూములను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలన్నారు.అలాగే రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లె ఓబులేసు మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య,తాసిల్దార్ శ్రీనివాసులు,డిటి హరిప్రసాద్ సిఐ కొండారెడ్డి ఎస్ఐ రవీంద్రబాబు మండల ఇంజనీర్ సుబ్రహ్మణ్యం పిఓపిఆర్డి ఉషారాణి మండల టిడిపి నాయకులు యనమల మదనమోహన్ ఏఐసీసీ చైర్మన్ మాజీ అధ్యక్షుడు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన ఆర్డీ పరేడ్‌లో ఎన్ఎస్ఎస్ విద్యార్థి కుశంక ప్రాతినిధ్యం

జనసముద్రం న్యూస్, చిన్న వాల్టేర్,విశాఖపట్నం,జనవరి28,

విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యూ ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం బీఎస్సీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థి గుడ్ల కుశంక పాల్గొన్నారు. ఈరోజు ఆమె రాష్ట్రపతి భవన్‌లో కర్తవ్య మార్గంలో మార్చ్ పాస్ట్‌లో పాల్గొన్నారు. ఆంధ్రా యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సెల్ తరపున ఆమె ఆంధ్రా – తెలంగాణ ఎన్ఎస్ఎస్ కంటింజెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఆమె తండ్రి దివంగత జి. వేణు రెడ్డి, మాజీ ఆర్మీ అధికారి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ పి.డి., ఆమె సాధించిన విజయానికి మరియు దాని వెనుక ఆమె కృషిని అభినందించారు. ఆమె సాధించిన విజయం ద్వారా కళాశాలకు పేరు మరియు కీర్తిని తీసుకువచ్చినందుకు కుశంకను ఆమె అభినందించారు. మరోవైపు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన గణతంత్ర దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ఎండీ రిజావానా నేతృత్వంలోని ప్రథమ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల బృందం జానపద నృత్యాన్ని ప్రదర్శించగా, విద్యార్థులు కె.ధనలక్ష్మి, దుప్పల అక్షర శాస్త్రీయ నృత్యాన్ని



ప్రదర్శించారు. గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొ.ఇ.ఎన్.ధనంజయరావు, ఎయు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హరనాథ్, వైస్ ప్రిన్సిపాల్ సీనియర్ హేమ, కళాశాల అధ్యాపకులు డాక్టర్ పికె జయలక్ష్మి, డాక్టర్ సుధ, డాక్టర్ అనుపమ, శ్రీమతి ప్రమీల, డాక్టర్ మౌసమి, డాక్టర్ భూష్ణవతి విద్యార్థులను అభినందించారు

## నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం సిపిఐ జిల్లా కార్యదర్శి



జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి28

కృష్ణ చైతన్య. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని పాత చింతలపూడి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శాఖ మహాసభ బోడ వజ్రం అధ్యక్షతన ముల్లగిరి నాగేశ్వరావు ఇంటి వద్ద జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్న. ఇప్పటికీ నిరుద్యోగ సమస్య అలాగే ఉందని 2014 ముందు నేను అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని వాగ్దానం చేసిన మోడీ ఆ హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదని. ఉద్యోగాలు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ అందులో ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారని. ఉదాహరణకు మన రాష్ట్రంలో 36 మంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేస్తూ అందులో పనిచేస్తున్న అనేక వందల మంది ఔట్సోర్సింగ్ కార్మికులను తొలగిస్తున్నారని.అందుకోసమే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడి నెత్తిపై కరెంటు చార్జీలను పెంచిందని పెంచిన కరెంటు చార్జీలను తక్షణం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య మాట్లాడుతూ 1941 వ ప్రాంతంలో చింతలపూడి తాలూకాలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ భూస్వాములకు వ్యతిరేకంగా బంజర భూముల పోరాటం తర్వాత మిగిలిన భూముల పోరాటం జరపడం వల్లే పేదవాడికి భూమి దక్కిందని.అడివిలోకి వెళ్లే పరిస్థితిలేని సమయంలో అడవి బంజరులు పంచాలని చేసిన పోరాట ఫలితంగా వి ఎస్ ఎస్ లు ఏర్పడ్డాయని. ఇవి ఉమ్మడి యాజమాన్యం గా ఉండడం




వలన అభివృద్ధి చెందడం లేదని వి ఎస్ ఎస్ సభ్యులకు వ్యక్తిగతంగా చెట్లు పెంచుకునే అవకాశం కల్పించాలన్నారు.సిపిఐ శాఖ కార్యదర్శి ముల్లగిరి నాగేశ్వరావు గత మహాసభ నుంచి ఇప్పటివరకు శాఖ చేసిన కార్యక్రమాలను చదివి వినిపించారు.శాఖ సహాయ కార్యదర్శి తోర్లపాటి రాజు ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టారు. 1. పాత చింతలపూడి స్మశాన వాటికకు ప్రహరీ గోడ షెడ్డు నీటి సౌకర్యం కల్పించాలి.2. పాత చింతలపూడి గ్రామ ప్రజల మంచినీటి కొరత తీర్చడం కోసం హై లెవెల్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయాలి.3.పాత చింతలపూడి కి వచ్చే ప్రధాన రహదారి మొత్తం గోతుల మయంగా ఉన్నందున బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి.4.గ్రామంలో ఉన్న అన్ని రోడ్లను డ్రైనేజీలతో కూడిన సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలి. 5.పెద్ద చెరువు గుర్రాలగంటి తూము మరమ్మత్తులు చేయాలి. 6.గత టిడిపి ప్రభుత్వంలో మరియు వైసీపీ ప్రభుత్వం లో ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి.7.విద్య వైద్యం ఉచితంగా అందించాలి,గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల రుణం ఇవ్వాలి. 8.చింతలపూడి పట్టణంలో ప్రజల సౌకర్యార్థం మూడు చోట్ల టాయిలెట్స్ బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలి.9.సెంట్రల్ లైటింగ్ వెలిగించాలి.అనంతరం శాఖ కార్యదర్శిగా ముల్ల గిరి నాగేశ్వరావును సహాయ కార్యదర్శిగా తొర్లపాటి రాజును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ మహాసభకు ముందుగా సిపిఐ జెండాను బోడ వజ్రం ఆవిష్కరించగా. గత మహాసభ నుంచి ఈ మహాసభ వరకు అమరులైన కామ్రేడ్స్ కు మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ మహాసభలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, మండల కమిటీ సభ్యులు దొంత కృష్ణ సందేశం ఇచ్చారు. శాఖ సభ్యులు ముల్ల గిరి అలెగ్జాండర్, ముల్ల గిరి లాజరు గట్టు వెంకటేశ్వరరావు ముల్లగిరి ప్రసాద్ మర్పకట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

**ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివి**

**రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు**

**మండలంలో శాశ్వత భూ సమస్యలు పరిష్కరించాలి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

గాలివీడు, జనవరి 28:–జనసముద్రం మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో గాలివీడు మండలంలోని వెలుగల్లు ప్రాజెక్టులో 4.80 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం వారికి సబ్సిడీపై వలలు, బోట్లు, ఐస్ బాక్సులు మోటార్ సైకిల్ ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. గాలివీడు మండలంలో దాదాపు 300 కుటుంబాలు చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వారందరికీ తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు.రాయచోటి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రాబోయే మూడు సంవత్సరాలలో వెలుగల్లు ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేసి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 300 బోర్లు, మరియు మోటార్లు బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో దౌర్జన్యాలు భూ అక్రమాలు అనేకం జరిగాయని ఈ ప్రభుత్వంలో అలాంటి వేమీ జరగవున్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు



చేయించి ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ శాఖ నూతన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నివాసం ఉండే వారికి 3 సెంట్లు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్నవారికి రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కల్లులాంటివని రాబోయే రోజులలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి ప్రతి ఒక్కరి సంక్షేమానికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. హంద్రీనీవా కాలువలు అభివృద్ధి చేసి 22 వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు.గాలివీడు మండలంలో పనిచేసే రెవెన్యూ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండి శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతుందని ఈ ఎనిమిది నెలల కాలంలో ప్రజలు ఎటువంటి సమస్యలకు గురికాకుండా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వానికి రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డిడి సుస్మిత, తాసిల్దార్, ఎంపీడీవో, నీటిపారుదల శాఖ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

**లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని ధర్నాకు దిగిన రైతులు**

**మండలంలోని అన్ని పంచాయతీలోనూ ఇదే సమస్య ఈ సమస్య పరిష్కారం అయ్యేది ఎప్పుడు**

అగలి ప్రతినిధి జనసముద్రం దినపత్రిక నవంబర్ 28, రైతులు పొలాల్లో వ్యవసాయం చేయడం వదిలేసి బోర్లకు లో వోల్టేజ్ సమస్య ఏర్పడడంతో కరెంటు సరిగా ఇవ్వలేదని సబ్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ ధర్నా చేసే పరిస్థితి రైతులకు ఏర్పడిందని మండలంలోని రైతులు వాపోతున్నారు, రోజుకు ఎక్కడో ఒకచోట ఒక సబ్ స్టేషన్ ముందు ధర్నా చేయవలసి వస్తుందన్నారు ,రైతులు వేసవకాలం ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇంకా ఫిబ్రవరి, మార్చి నెలలో ఈ కరెంటు నమ్ముకుని పంటలు ఎలా సాగు చేయాలని దిగులు చెందుతున్న రైతన్నను పట్టించుకునేవారు లేకపోయారు, మండల పరిధిలోని మధుడి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మంగళవారం రైతులు పెద్ద ఎత్తున చేరుకొని లో వోల్టేజ్ సమస్య తీర్చాలని ధర్నా చేశారు, సంబంధిత అధికారులు ఇకనైనా కరెంటు సమస్య రాకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు, ఈ ధర్నాలో రైతులు కొమురేపల్లి లోకేష్ వెంకటరామిరెడ్డి, చంద్రప్ప, చంద్రశేఖర్ వీరభద్రప్ప, ముద్దప్ప తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీల భారంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

## వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి – జనవరి, 28 జనసముద్రం పెంచిన భూముల రిజిస్ట్రేషన్ చార్జీల భారంపై పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు.మూలిగేనక్కపై తాటికాయ పడ్డట్టు అన్న చందంగా మళ్లీ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలి, నిర్మాణ రంగంపై ప్రభావం పడుతుందన్నారు. ఎనిమిది నెలలనుంచి ప్రజలకు ప్రభుత్వం ఏ మేలు చేయకకుండా వారి పార్టీ నాయకుల స్వార్థమే ఆలోచిస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో రూ 14 లక్షల కోట్లును గత ప్రభుత్వం అప్పులు చేసిందని దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు రూ 6 లక్షల కోట్లు అప్పులు మాత్రమే తేలాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు,నేనేం చేయలేను ఇచ్చిన హామీలను అమలు చేయలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే స్వయంగా చెప్పుచున్నారంటే వారి చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు.అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఆటంకం కలిగిస్తోందన్నారు. జగన్ హయాంలో 17 మెడికల్ కళాశాలలను కడితే, ఈ ఏడాదిలో వచ్చిన మెడికల్ కళాశాలలకు సీట్లు అవసరం లేదని కేంద్రానికి చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. జగన్ బ్రహ్మాండమైన సచివాలయాల ను కట్టి ఉద్యోగాలను కల్పించారని, ఆ ఉద్యోగాలకు ఈ ప్రభుత్వం కోత పెడుతోందన్నారు. వేలాది చీకటి జీఓలుఇస్తున్నారన్నారు. ఆ జీఓలును బయటకు తెలీయనీయకుండా గోప్యంగా ఉంచుతున్నారన్నారు. ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోవడం లేదన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలల్లో ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకం ఇవ్వకుండా, పరిశ్రమలు నెలకొల్పకుండానే అప్పులు తెచ్చిన రూ. 1.50 లక్షల కోట్ల నిధులు ఎక్కడికి పోతున్నాయన్నారు. సంపద సృష్టించి తాము ప్రజలకు పంచుతామని అనేక మార్లు చంద్రబాబు చెప్పుచున్నారన్నారు.చేతగాక ప్రజలపై భారాలు మోపుతారా అని ఆయన ప్రశించారు. అమరావతి పరిధిలో 29 గ్రామాల్లో భూముల విలువలు పెంచకుండా నిర్ణయం తీసుకున్నారన్నారు. అక్కడ మాత్రం వ్యాపారాలు జరిగి, మిగిలిన ప్రాంతాలలో జరగకుండా వుంటే ఎలా అని అన్నారు. సంపద సృష్టి అంటే గతంలో రాయచోటిలో స్థలాల విలువలు భారీగా పెరిగి వ్యాపారాలు బాగా జరిగాయని,రూ 64 కోట్ల రూపాయల నిధులతో రింగ్ రోడ్డు నిర్మాణం జరిగితే పట్టణం చుట్టుప్రక్కల ప్రాంతాలకు రవాణా సౌలభ్యం జరిగిందని, రూ 10 నుంచి రూ 15 వేల కోట్ల వ్యాపారాలు జరిగాయని అని అన్నారు. ఆర్ డి ఓ స్థాయి లేని రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో పట్టణానికి చుట్టుప్రక్కల వుండే భూముల విలువలు పెరిగాయన్నారు. అదీ సంపద సృష్టి అని అన్నారు.కేవలం అనుకూల మీడియాలలో పాలన గొప్పగా చేస్తున్నామని చెప్పుకోవడం కాదన్నారు. సంక్షేమ పథకాలకు బటన్ ఎవరైనా నొక్కుతారని గత ప్రభుత్వంపై చంద్రబాబు హేళనగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు.సంక్షేమం, అభివృద్ధిని సమంగా మీరు ఎందుకు చేయలేకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచిందని,పన్నుల భారం భారీగా మోపిందన్నారు.జగన్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 1.40 లక్షల శాశ్విత ఉద్యోగాలను భర్తీ చేసారన్నారు. మెగా డిఎస్సీ పై చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని, ఆ మొదటి సంతకానికే దిక్కులేదన్నారు.కూటమి ప్రభుత్వంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరన్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగాన్ని దృష్టిలో ఉంచుకుని భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచకుండా యధావిధిగా కొనసాగించాలని, ఇచ్చిన జిఓ ను వెనక్కి తీసుకునేలా పునరాలోచించాలని ప్రభుత్వానికి శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షు రాలు కె.పోశమ్మ






జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 28చింతలపూడి మండలం ఆశా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద ఆశ యూనియన్ మండలాధ్యక్షురాలు సి హెచ్ పుణ్యవతి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె పోశమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆశ వర్కర్లకు పని భారం పెంచడమే గాని 2024 లో సమ్మె సందర్భంగా ఆశా కార్మికులకు ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నేటి వరకు అమలు చేయకపోవడం ఆశా కార్మికుల ఎడల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపటమేనని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, చనిపోయిన వారికి బీమా సౌకర్యం, మెటర్నటీ లీవ్ తదితర డిమాండ్లు సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించి నేటి వరకు అమలు చేయలేదని రాబోయే కాలంలో వీటి పరిష్కారానికి మరలా ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. స్కీమ్ వర్కర్ల ఎడల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు విడనాడాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరవేసేది స్కీం వర్కర్లే అని గుర్తు చేసుకోవాలని అన్నారు యూనియన్ పిలుపులో ప్రతి ఆశ వర్కర్ పాల్గొనాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి అమలు చేయాలని నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని ఈ నిరసన కార్యక్రమాలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ మనం చేసే పోరాటాలే మన ఉద్యోగాలకు అండగా ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సరళ, కోశాధికారి సంపూర్ణమ్మ, నాయకులు రాణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పంతగాని వారి భారీ అన్నదానం

## పంతగాని పెంచలయ్య, అరుణ ఆధ్వర్యంలో






రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి 28 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మిట్టమీద పల్లె గ్రామపంచాయతీ సింగిని వారి పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు పంతగాని. యానాది వారి జ్ఞాపకార్థం 13వ వర్ధంతి సందర్భంగా నేడు 29–01–2025 న మూడు పూటలా భారీ అన్న సంతర్పణ రాజంపేట పట్టణం ఆర్.ఎస్ రోడ్డు నందుగల కింగ్స్ వే టైలరింగ్ షాప్ ఓనర్ మరియు ఆలాపన ఆర్కెస్ట్రా ఆర్గనైజర్ పంతగాని పెంచలయ్య, అరుణ దంపతులు, ఆధ్వర్యంలో కీర్తిశేషులు పంతగాని యానాది కుటుంబ సభ్యులు తమ్ముడు పంతగాని .చిన్నయ్య, లక్ష్మమ్మ దంపతులు మరియు వీరి కుమారులు ఆలాపన ఆర్కెస్ట్రా ఆర్గనైజర్ పంతగాని. పెంచలయ్య, అరుణ దంపతులు, రెండవ కుమారుడు పంతగాని. శ్రీనివాసులు, లక్ష్మీదేవి దంపతులు మరియు పంతగాని చిన్నయ్య లక్ష్మమ్మ దంపతుల మనవళ్లు ప్రదీప్, హర్షవర్ధన్, మనవరాళ్లు మాధవి, హాసిని, సిరి, జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి కీర్తిశేషులు పంత. యానాది గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వారి తమ్ముడు కుమారులు వారి తమ్ముడు కోడళ్ళు వారి మనవళ్లు మనవరాలు, వారి గనా స్వర కంఠ%శీ% యానాది గారి జ్ఞాపకాల వారి గాన స్వరం ద్వారా అందరికీ వినిపించి అందరి మనసులలో కీర్తిశేషులు పంతగాని యానాది వారు ఎల్లప్పుడూ అందరి హృదయాలలో ఉంటూ అందరి జ్ఞాపకాలలో ఉంటూ అందరి ఆకలి తీరుస్తున్నారంటూ గాన స్వర కంఠాలను వినిపిస్తూ అందరిని భయమరిపిస్తూ ఆనందపరుస్తూ భారీ అతి భారీ అన్న సంతర్పణను కొనసాగించడం జరుగుతుందని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె ఆఫీసు నుండి మహిళా మేనేజర్ హేమలత, ఆశ్రమం అన్న సంతర్పణ ఫుడ్ ఆర్గనైజింగ్ మహిళా మేనేజర్ పుల్లగంటి సిద్ధమ్మ ఒక ప్రత్యేక పత్రికటన లో తెలిపారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆ దారిన వెళ్లే పాధ చారులు సైతం ఆకలి తీర్చుకునే గొప్ప అవకాశం కలదని తెలిపారు ఇలాగే ఎవరైనా పెళ్లి రోజులు పుట్టినరోజులు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా ముక్కావారి పల్లె జాతీయ ప్రధాన రహదారి కెనరా బ్యాంక్ పక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం ఆఫీసు నందు ఆఫీస్ మహిళా మేనేజర్ హేమలత వారిని సంప్రదించాలని లేదా క్రింది ఫోన్ నెంబర్లను 9703105755, 7893603901, 8501005384, 9030068619, 9440883354, సంప్రదించవలెననిఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య తెలిపారు.

# బాల్య వివాహాలు రహిత ఆంధ్ర ప్రదేశ్ బాల్య వివాహాలను నిర్మలించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## బాలాజీ విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ రెహ్నుమా బేగం

రామాపురం జానసముద్రం న్యూస్ జనవరి ,28బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం బాల్య వివాహాలు బాలికల విద్య రక్షణ ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కళలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మహిళ పోలీస్ సిబ్బంది మహిళ శిశు సంక్షేమ శాఖ సహకారంతో కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు ,స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ రెహ్నుమా బేగం , స్కూల్ హెడ్మాస్టర్ , షేక్ దర్బార్ షావల్లి మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలల రక్షణకు చైల్డ్ లైన్ 1098 టీం చేస్తున్న సేవలను వివరించారు చిన్న పిల్లలకు అవగాహన లేక తల్లిదండ్రులు 18 ఏళ్ల లోపు ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేస్తున్నార న్నారు ఇది చట్ట రిత్యా నేరమన్నారు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను బాల కార్మికులుగా మారుస్తున్నారని చెప్పారు బాలలందరూ చదువుకొని ఉన్నత స్థితికి రావాలని కోరారు సామాజిక ఆర్థిక కారణాలతోనే బాల్యవివాహాలు జరుగుతున్నాయని తెలిపారు. బాల్య వివాహాల నివారణ కు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో స్కూల్ ఇంచార్జ్ మహేష్ టీచర్స్ కృష్ణ మూర్తి శివ శంకర్ ఉమర్ కృష్ణ వేణి షబీరా అనిత



# విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు



జనసముద్రం న్యూస్ జనవరి 28 ( పామిడి ) ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ 2 సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులు నుంచి అధికంగా ఫీజులు వసూలు చేసినట్టు ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు ప్రైవేట్ విద్యాసంస్థలను హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నోటీస్ బోర్డ్ లో నిర్దేశించిన ఫీజుల వివరాలను తరగతుల వారీగా నోటీస్ బోర్డులో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించామన్నారు. పాఠశాల గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ఫీజులుకన్నా అధికంగా వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆ పాఠశాల గుర్తింపును సైతం రద్దు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలెవరూ పాఠశాల ఆవరణలో పుస్తకాలు, యూని ఫామ్లను విక్రయించకూడదని స్పష్టం చేశారు. అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రతిభ కనపరిచిన ఎన్ సి సి విద్యార్థులను అభినందించిన మంత్రి





రాయచోటి, జనవరి 28: జనసముద్రం

76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థుల లను మంగళవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రదాయాలు మాట్లాడుతూ…ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారికి గౌరవ వందనం సమర్పించే ఎన్సిసి క్యాడేట్ల బృందంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయచోటి నుంచి ఇద్దరు విద్యార్థులు బాలకృష్ణ మరియు జ్ఞాన వర్షిత లు ఎంపికఅయ్యి చక్కటి ప్రతిభ కనపరిచారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయచోటి ఎన్సిసి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో గుర్తింపురావడం, కళాశాలకు ఎంతో గర్వకారణమని మంత్రి తెలియజేశారు. అంతేకాకుండా అన్నమయ్య జిల్లా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ గారికి, గౌరవ వందనం సమర్పించిన కంటిన్జెంట్లలో, బెస్ట్ కంటిన్జెంట్ అవార్డ్ మరియు కప్ ను, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు దక్కించుకోవడం అభినందనీయమన్నారు.



# వివాహ వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె జానసముద్రం న్యూస్ జనవరి 28 రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణంలోని గఫార్ ఫంక్షన్ హాల్లో జరిగిన లక్కిరెడ్డిపల్లె కు చెందిన సయ్యద్ అన్వర్ సాదత్ టిడిపి నాయకులు అన్న కూతురి వలిమా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాంప్రదాయబద్ధంగా వివాహం చేసుకున్న నూతన వధూవరులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు లక్కిరెడ్డిపల్లె మండల నాయకుడు యనమల మదన్ మోహన్,సయ్యద్ గౌస్ పీర్ సయ్యద్ అల్టాఫ్ ఆర్ కె హేమంత్ సయ్యద్ మసూద్ సయ్యద్ ముక్తార్ అహ్మద్ సయ్యద్ రిజ్వాన్ సయ్యద్ తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.





# జీతాలు ఇవ్వకుండా.. "కార్మికులను".. తొలగించడం ఏంటయ్యా..?

### అక్రమంగా,తొలగించిన ఏ పీ ఎం డి సీ పబ్లిక్ స్కూల్ కార్మికులను, విధుల్లోకి తీసుకోవాలి

### గుంతకల్లు రైల్వే డి ఆర్ సి సభ్యులు! తల్లెం భరత్ కుమార్ రెడ్డి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 28 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం ఏపీ ఎం డిసీ పబ్లిక్ స్కూల్లో గత మూడు సంవత్సరాలుగా పనిచేసిన, పదిమంది సబ్ స్టాఫ్ సిబ్బందిని, తొలగించడం అన్యాయమని, తక్షణం వారిని విధులు లోకి తీసుకోవాలని,వైసిపి మాజీ గుంతకల్, రైల్వే డి ఆర్ సి సభ్యులు తల్లం భరత కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు…!! ఏపీఎండిసి స్కూల్ గేటు వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో, రెండో రోజు, జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా పాల్గొని, గ్రామస్తునిగా, రాజకీయాలకు అతీతంగా. అండగా ఉంటామని న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. వీరందరూ ఏపీ ఎండి సంస్థకు ఇల్లు భూమిచ్చిన నిర్వాసిత, మహిళా కార్మికులు అన్నారు. మూడు నెలలు, పని చేయించుకొని, జీతాలు ఇవ్వకపోవడం, దుర్మార్గమన్నారు. మహిళలు మండుటెండలో, నిరాహార దీక్షలు చేయడం, బాధకరం టెండర్ లేకుండా, మహేష్ కాంట్రాక్టర్ కి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు..? వీరిని విధుల్లోకి తీసుకొని ఎడల న్యాయపోరాటానికి నేను సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు…

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

## ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలి

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




లక్కిరెడ్డిపల్లె, జానసముద్రం న్యూస్ జనవరి 28:-క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో టీడీపీ నాయకులు షేక్ అరీఫుల్లా ఆధ్వర్యంలో బెస్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈనెల 28,29,30 తేదీలు మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చక్రాయపేట, మండలాలలోని క్రీడాకారులు పాల్గొంటున్నారని ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. బాస్ వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి



బహుమతిగా 25000, రెండవ బహుమతి 15000, మూడవ బహుమతి 7000 విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ను విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల నాయకుడు యనమల మదన్ మోహన్, మాజీ ఏఐసీసీ తోపిరెడ్డి చెర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రెడ్డెయ్య,గురుస్వామి, బీజేపీ కొండూరు వెంకటరమణ, ముమ్మిరెడ్డి బాబులరెడ్డి, రాజు, కావలి ఆంజనేయులు,మల్లి, రామాంజనేయులు, బాబు, భాస్కర్ రెడ్డి, కటావమీద ఆంజనేయులు, గంట వెంకటకృష్ణ, అన్వర్,ఫిల్డ్ అసిస్టెంట్ అంజి,వట్టికల్ల రమణ,టీచర్ వీరాంజనేయులు, టిడిపి, నాయకులు,కార్యకర్తలు మండిపల్లి అభిమానులు వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత టైలరింగ్ కుట్టుమిషన్లకు నమోదు చేసుకోండి

## చైర్మన్: పాణ్యం .సుబ్రమణ్యం స్వామి



ముక్కా వారి పల్లి,పాపిరెడ్డి పల్లి జన సముద్రం న్యూస్ జనవరి :28ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లె నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో పాపిరెడ్డిపల్లి, రాళ్లచెరువు పల్లి ,పెద్దఓరంపాడు మూడు ప్రధాన గ్రామాల మధ్యన అప్పారావు సర్కిల్, కాశి నగరం, జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్: పాణ్యం. సుబ్రహ్మణ్యం స్వామి వారు ఉచితంగా అందించబోవు టైలరింగ్ కుట్టు మిషన్లను అర్హత కలిగిన వారు నమోదు చేసుకో గలరని జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం. రఘురామయ్య ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు వివరాలలోకి వెళితే మగవారు తోడు లేకుండా ఒంటరి గా చిన్న పిల్లలతో జీవన విధానం భారమైన పేద కుటుంబాల వారికి అండగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఉచితం గా టైలరింగ్ కుట్టు మిషన్లను ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున అందజేయనున్నట్లు అర్హత కలిగిన వితంతు మహిళలు అవివాహిత మహిళలు, చిన్న వయస్సులో భర్తను కోల్పోయి జీవనం కొనసాగించుటకు ఇబ్బంది పడుతున్న పేద మహిళలకుగొప్ప అవకాశం అర్హత కలిగిన వారు నమోదు చేసుకోగలరని ఎలాంటి రూపాయి గాని రొక్కం గాని చెల్లించరాదని పూర్తిస్థాయిలో ఉచితం ఉచితం సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ జీవనజ్యోతి ఆనంద నిలయం (ముక్కా వారి పల్లి మెయిన్ రోడ్డు )ఆఫీస్ మహిళా మేనేజర్బీ హేమలతలి8688529454 9703105755,7386101853ఆశ్రమం బృందం




ఎవరైనా డబ్బులు వసూలు చేయుటకు ప్రయత్నిస్తే క్రింద కనబరిచిన ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయవలెను నిత్య సేవకులు చైర్మన్: సుబ్రహ్మణ్యం స్వామి 9030068619,7382868619,ఫిర్యాదు వాస్తవం అని పరిశీలించి, ఆశ్రమంలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించి ఆశ్రమం నుండి తొలగించబడును. ముఖ్య గమనిక:- లిజీవనజ్యోతి ఆనంద నిలయం ద్వారా ఉచిత టైలరింగ్ మిషన్ల పొందిన వారు రెండవసారి నమోదు చేసుకోరాదు ప్రత్యేక సూచనగా తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆర్థిక సహాయం అందజేత

వెల్దండ,జనవరి,29(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వెంకటయ్య, మక్కా పల్లి యాదగిరి, బిట్టు మహేష్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముగ్గురు వ్యక్తులకు 5000 రూపాయలు చొప్పున 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందు ఉంటానని ఎవరు ఆందోళన పడొద్దు ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్,వెల్దండ మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,యూత్ అధ్యక్షులు జంగిల్ యాదగిరి, సీనియర్ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి,యువ నాయకులు జంగిలి ఆనందు,బిట్టు సైదులు, నరసింహ,తదితరులు పాల్గొన్నారు




## మడగూడ స్కూల్ లో వాయిస్ యన్ జి వో ఎస్ క్యాంపు

మహబూబాబాద్ జిల్లాజన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం జనవరి 27 గంగారం మండలం లోని మడగూడ ఆశ్రమ పాఠశాల లో హైదరాబాద్ కు చెందిన వాయిస్ యన్ జి వో ఎస్ అనే సంస్థ ఆధ్యర్యంలో 10 రోజుల పాటు మిరుగురులు క్యాంప్ నిర్వహించబడుతుంది ఈ క్యాంప్ లో సుదూర ప్రాంతాల లో నివసిస్తున్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉన్నత విద్యను అందించడానికి .విభిన్న రంగాలలో ఉపాధిని పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను వారికి అందించడం కోసం స్థాపించబడింది అని అబ్బాయిలు యుక్త వయస్సు రాగానే ఎదుర్కొనే సవాళ్లు మరియు మార్పులను ఎదుర్కోవడానికి అబ్బాయిలకు స్పష్టమైన సమాచారం ఉండదని వారి కోసమే ఈ విద్యా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని బాయ్స్ 4చేంజ్ ప్రోగ్రామ్స్ లో మొదటి దశలో బాయ్స్ తమ గురించి వారి శరేరాలు పరిసరాలు ఆరోగ్యకరమైన సంబంధాలు విద్య లింగ హింస మరియు హక్కులు మొదలైన వాటి గురించి మరియు లింగం సమానత్వం కోసం వారిని సిద్ధం చేస్తుందని బాయ్స్ ఫేయిర్ ఫ్లయింగ్ ప్రోగ్రాం ద్వార 10 రోజుల కార్యకలాపాల శిబిరం బాయ్స్ యాక్టివిటీ క్యాంప్ కు వచ్చిన వారికి అవసరమైన అనేక అవసరాలపై అవగాహన కల్పిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఎల్.జ్ఞానేశ్వర్ కౌన్సిలర్ పి.సాయి రితికేష్ .నిఖిల్ లేష్ పాఠశాల హెచ్ ఎం.ధనసరి రాం మూర్తి.ఉపాధ్యాయులు మొల కం లక్ష్మి నర్సు.రంజిత్ పిడి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.



## 31వ తేదీన ఘనంగా తిమ్మాపురం దర్గా ఉర్సు ఉత్సవాలు



దామరచర్ల మండలం.జనవరి 28.(జనసముద్రం న్యూస్):

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీలో వెలసిన దర్గాల సమూహంగా అత్యంత వైభవంగా జరిగే మినీ జానపహాడ్ తిమ్మాపురం సైదులు బాబా ఉర్సు ఉత్సవాలలో 35 సంవత్సరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాలో దర్శనాలు చేసుకుంటున్నారు, కొరగానే కోరికలు తీర్చే బాబాగా భక్తులలో నమ్మకం కలిగిన దేవుడుగా సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల తర్వాత శుక్రవారం పవిత్రమైన రోజుగా భావించి ఇక్కడి ప్రజలు ఉర్సు ఉత్సవాలను నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు,తిమ్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దానావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ 31వ తేదీన శుక్రవారం నాడు మినీ జానపహాడ్ సైదులు బాబా దర్గా ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అత్యంత పవిత్రమైన చరిత్ర కలిగిన సైదులు బాబా ఉర్సు ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని మిర్యాలగూడ బస్ డిపో నుంచి మరియు దామరచర్ల నుండి బస్సులు ఆటోలు ఆరోజున అందుబాటులో ఉంటాయని కావున మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో ఉర్సు ఉత్సవాలలో పాల్గొని సైదులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



## Q న్యూస్ రిపోర్టర్ రవిని పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.28)

జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు %ు%న్యూస్ రిపోర్టర్ ముల్లక్కల రవి కి ఇటీవల కంటి సర్జరీ జరిగింది.విషయం తెలిసిన వెంటనే మంగళవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా.వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని రవికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్,ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తా

## -బీసీ సంఘం "రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్



జనసముద్రం న్యూస్ జనవరి 28 ( పామిడి )

ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం (రి.నెం 333/22) ఆధ్వర్యంలో విజయవాడ వేదికగా నేడు బీసీ కుల సంఘాల సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు బీజేపీ రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం "రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్" గా మరియు "విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జ్" గా నన్ను నియమించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు బీజేపీ రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య కి రాష్ట్ర అధ్యక్షులు మారేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు. కృష్ణయ్య నా మీద నమ్మకం ఉంచి బాధ్యత అప్పచెప్పినందుకు బీసీల సమగ్రాభివృద్ధికి మరియు నా వంతు పాత్ర పోషిస్తానని బీసీ సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను



## విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ట్రాఫిక్ రూల్స్ పై యువత అవగాహన కలిగి ఉండాలి

రామాపురం జన సముద్రంర్యూరీస్ జనవరి 8

గ్రామీణ ప్రాంతాలలోని యువకులు ట్రాఫిక్ రూల్స్ పై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని నెహ్రు యువకేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ పేర్కొన్నారు. మండల పరిధిలోని బండపల్లి సమీపంలోని బిట్స్ కాలేజీ ప్రాంగణంలో రోడ్డు భద్రత నియమాల పైన భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా విలువైన ప్రాణాలను కోల్పోకుండా కాపాడిన వారమవుతా మ న్నారు . మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్లు ధరించాలని సూచించారు. విలువైన ప్రాణాలు కోల్పోవడం ద్వారా కుటుంబము చిన్న భిన్నం అవుతుందని అన్నారు ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను కాపాడుకుంటూ కుటుంబానికి భరోసా కల్పించాలి అని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ మాట్లాడుతూ యువత ఆవేశం తగ్గించుకొని ఆలోచన వైపు నడవాలని అన్నారు. చిన్న చిన్న నిర్ణయాలు పాటించడం ద్వారా జీవితంకు భరోసా కల్పిస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు టీ షర్టు టోపీలు ట్రాఫిక్ రూల్స్ కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, సురేంద్రారెడ్డి నెహ్రూ యువ కేంద్ర సంస్థ సభ్యులు బాలాజీ, లక్ష్మీ నారాయణ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.




## గోపగుడపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరంలి

## - పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ జనవరి 28

రామాపురం జనవరి 28పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నపశు వైద్య శిబిరాల ద్వారా పశువుల వ్యాధులను గుర్తించి నివారించవచ్చు అని రామాపురం మండల పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు ఆయన మంగళవారం మండలంలోని గోపగుడపల్లి గ్రామం హరిజనవాడ లో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు వచ్చే వ్యాధులు వాటి నివారణ చర్యలు వాటికి తగిన మందులను ఏర్పాటు చేసి పశువులకు వైద్యం అందించారు. 102 పశువులకు ప్రథమ చికిత్స,6 గర్భకోశ పశువులకు చికిత్స134 పశు వులకు 83 దూడలకు చికిత్స 2086 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో పశువులకు వచ్చే వ్యాధులు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సిబ్బంది పాల్గొన్నారు




## కత్తెర పురుగు నివారణకు లింగాకకర్షక బుట్టలను వాడాలి.

## ఏవో నిర్మలాదేవి

పుల్లల చెరువు,జనవరి 28 జనసముద్రం న్యూస్.మొక్కజొన్నలో కత్తెరపురుగు నివారణకు లింగాకర్షన బుట్టలను ఏకరమునకు పది చొప్పున అమార్చుకొనిన పురుగు ఉద్ధృతిని తగ్గించు కోవచ్చని మండల వ్యవసాయాధికారిని పి.నిర్మలాదేవి తెలిపారు.మండలంలోని చాపలమడు గు,పిడికిటివాని పల్లె గ్రామాలలోని గ్రామ రైతుసేవాకేంద్రం నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం జరిగింది.ఆయా గ్రామాలలో ఉన్న రైతులతో కలిసి సాగు చేస్తోన్న మొక్కజొన్న,పొగాకు,మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,రైతు సేవా కేంద్రంవద్ద గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏవో నిర్మలాదేవి మాట్లాడుతూ,రబీ లో పంటలు వేసిన ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవాలని తెలిపారు.మొక్కజొన్నలో కత్తెరపురుగు నివారణకు లింగాకర్షక బుట్టలను ఎకరాకు పది చొప్పున అమార్చుకోవాలన్నారు.అదేవిధంగా వేపనూనె 2.5 ఎంఎల్, క్లోరన్త్రరానిలిప్రోల్ 80 ఎంఎల్ ఎకరాకు లేదా ఇమామేక్టోన్ బెంజోట్ పైరు మొక్క మొవ్వు లో పడేలా పిచికారీ చేసుకొని పురుగును నివారించుకోవచని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తరణాధికారి గోపికృష్ణ,ఆయా గ్రామ సిబ్బంది ఈ.లక్ష్మీబాయి,వి. మస్తాన్,రైతులు పాల్గొన్నారు.



## పుష్యమాసం ఆదివాసులకు అత్యంత పవిత్రమైనది :

## ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ :



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 28: పుష్యమాసం ఆదివాసులకు అత్యంత పవిత్రమైనదని, ఆదివాసులు ఎంతో నియమనిష్టలతో నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో పెర్సాపెన్ లను పూజిస్తారని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం కేరామేరి మండలంలోని పెద్ద కరంజీవాడ గ్రామంలో పుష్య అమావాస్య సందర్భంగా ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలసి నాగోబా ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేను సంప్రదాయ డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించారు.అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఇతరుల కంటే భిన్నంగా ఉంటాయని, ప్రకృతినే దైవంగా భావించి పూజలు చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారమని పేర్కొన్నారు. నేటి యువత సంస్కృతి సంప్రదాయాలను మరిచి,కొత్త సంస్కృతిని అవలంబించడం సరైనది కాదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ,భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, మార్లవాయి సార్మెడి జుగ్నక్ దేవురావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్రం శేకు, గ్రామ పటేల్ కుమ్ర భీంరావు,పెద్దలు మెస్రం అంబాజీ, వివిధ గ్రామాల పటేళ్లు, సార్మేడిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పొలగాని సైదులుకి

## నివాళులర్పించిన డిసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్..

దామరచర్ల మండలం.జనవరి 28.(జనసముద్రం న్యూస్):మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పొలగాని సైదులు ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం జరిగినది,వారి స్వగృహానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



## బర్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర

## వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డికి ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.28) జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జిల్లా మరియు వివిధ మండలాల పాఠశాల కరస్పాండెంట్లు కలిసి ఇటీవల బర్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డికి పూలమాలవేసి,శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా బడ్జెట్ స్కూల్ యాజమాన్యనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిరియాల దుర్గ ప్రసాద్,ప్రభాకర్ రెడ్డి, యాదయ్య,శ్రీరామ్ చెంద్రశేఖర్ ,బాల్ రెడ్డి,మైపాల్ రెడ్డి,పడాల వెంకటేశం, మజీద్ బాబా,జానీ తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన

## శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..

దామరచర్ల మండలం.జనవరి 28.(జనసముద్రం న్యూస్):

మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పొలగాని సైదులు గుండెపోటుతో మరణించడం జరిగినది,విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి స్వగృహనికి చేరుకొని వారి పార్దివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బదర్స్ వున్నారు.

## డిఎస్ నకార విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య







జనసముద్రం న్యూస్ జనవరి 29

హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ మార్చి మాసం వరకు ప్రభుత్వ వేతన జీవుల, విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవటం ఖాయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య హెచ్చరించారు. మంగళవారం హుజూర్నగర్ పెన్షనర్ల కార్యాలయంలో ఆయన పెన్షనర్ల పితామహుడు డిఎస్ నకార విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే పెన్షనర్ల జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞాపన పత్రాలు సమర్పించిన ఆర్థిక పరిస్థితి బాగాలేదనే నెపంతో సమస్యను దాటవేస్తున్నారని ఆరోపించారు. మార్చి వరకు గ డవు అడిగారని అప్పటికల్లా పి.ఆర్.సి పెండింగ్ లో ఉన్న డిఏ లు తదితర సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదన్నారు. పెన్షనర్ల సమస్యలు పలువురు మంత్రుల దృష్టికి కూడా తీసుకొచ్చినట్టు తెలిపారు. పెన్షనర్ల సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండటం గర్వకారణం అన్నారు. సంఘాలు దాతలను ప్రోత్సహించాలని తెలిపారు. నకార విగ్రహానికి కావలసిన 35 వేల రూపాయలను ఇచ్చిన పెన్షనర్ బెల్లంకొండ రామలక్ష్మి ఆయన అభినందించారు. సమాజాభివృద్ధికి పెన్షనర్ల సంఘాలు ఇతోదికంగా తోడ్పడాలని కోరారు. మార్చిలో కోదాడలో రాష్ట్రస్థాయి పెన్షనర్ల ఉత్సవాలు జరపటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు సీతారామయ్య తెలిపారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, పెన్షనర్ల సంఘాల నాయకులు చెన్న సోమయ్య, పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి, చంద్రశేఖర్, ఎమ్ ఎస్ ఎన్ రాజు ,కెవిఎన్ మూర్తి, అంకతి అప్పయ్య, మోయినుద్దిన్, దేవదానం, నారపరాజు వెంకటేశ్వరరావు, ధర్మోరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విగ్రహ దాత రామలక్ష్మిని రాష్ట్ర, జిల్లా సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. సామూహిక జన్మదిన వేడుకల్లో భాగంగా పలువురు పెన్షనర్లను సత్కరించారు. కార్యాలయానికి 40 కుర్చీలను బహుకరించిన పెన్షనర్లు ఊసా పురుషోత్తం, ఎల్ సత్యనారాయణ లను సత్కరించారు

## తెలంగాణ బాలికల మైనారిటీ స్కూల్లో అత్యాచారాలు మరియు అక్రమ రవాణాపై కార్యక్రమం





(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 27 హుజురాబాద్)

అత్యాచారాలు మరియు అక్రమ రవాణా పై మధ్యాహ్నం శాలపల్లి గ్రామం హుజురాబాద్ మండలం గవర్నమెంట్ తెలంగాణ బాలికల మైనారిటీ ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్ స్కూల్లో ప్రోగ్రాం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యస్.ఓదెలు, హెడ్ కానిస్టేబుల్, టీ. జంపయ్య , యం. అనిత కానిస్టేబుల్, వి. రాజశ్రీ కానిస్టేబుల్ పాల్గొన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు మనమే కలిసికట్టుగా ఎదుర్కొని వాటిపై పోరాడే బాధ్యత మనపై ఉన్నదని డార్కస్ స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ ఆలేటి సుధాకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలపై అత్యాచారాలు మరియు అక్రమ రవాణా బాగా పెరిగిపోయినది. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకి పెళ్లిళ్లు చేయడం, గర్భంలో ఆడ శిశువు అని తెలియగానే అబార్షన్లు (భ్రూణ హత్యలు), చేయడం మరియు వరకట్న వేధింపు కేసులు ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి వారిని తీసుకొని వెళ్లి వ్యభిచార గృహాలకు అమ్మి వేయడం, అలాగే కిడ్నాప్లకి పాల్పడడం నిత్యం మనం ఈ సమాజంలో చూస్తూనే ఉన్నాం ఇంకా మనం మాట్లాడుకోలేని మనం చర్చించలేనటువంటి జుగుప్సాకరమైనటువంటి! కార్యక్రమాలు మనం ఎన్నో చూస్తా ఉన్నాము. కాబట్టి ఈ రోజుల్లో ఐదు సంవత్సరాలలోపు ఆడపిల్లలకు, మూడు నాలుగు సంవత్సరాలలో ఆడపిల్లలకు కూడా చెప్పలేని, వివరించలేని విధంగా, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఏంటి అనే నేర్పే అటువంటి భయం కరమైనటువంటి స్థాయిలో మన సమాజం ఉన్నది. కాబట్టి నిత్యం సైబర్ నేరాలు ఇంటర్నెట్ ద్వారా ఫేస్బుక్ ద్వారా ఇన్స్టాగ్రామ్ ద్వారా ఇంకా ఇతరత్రాల ద్వారా ఆడపిల్లల్ని అనేక రకాలుగా వేధిస్తూ భయపెడుతూ అలాగే వారిని ఎన్నో రకాలుగా శారీరక మానసికమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారు .వీటి పైన అవగాహన కల్పించి సురక్షిత గ్రామజ్యోతి అనే పుస్తకం విద్యార్థి విద్యార్థులందరికీ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఫిలిం సుధాకర్ వివరించడం జరిగినది మై చోయిసెస్ ఫౌండేషన్ సహాయ సహకారాలతో 18004198588 అని హెల్ప్ లైన్ కి ఫోన్ చేసినట్లయితే బాధితులకు తక్షణమే సహాయం అందుతుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని పాక. చంద్ర ప్రకాష్, ఫీల్డ్ కోఆర్డినేటర్, అందరూ పాల్గొన్నారు

# తడ్కల్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

### చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

### తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్





కంగ్టి ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 28 జిల్లా సంగారెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఏ,బి,సి,డి,వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ను ఏర్పాటు చేసి అలుపెరుగని పోరాటం చేస్తున్నారు.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు వచ్చి అణగారిన కులాల ఆత్మ గౌరవం, సమన్యాయం పంపిణీ విలువల కేంద్రంగా భారతదేశ అనేక సామాజిక ఉద్యమాలకు నిలయం ఉన్నది దానితో పాటు ఇక్కడ కులం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇలాంటి సమయంలో కులం మతం పరమైన అంశాలను పక్కనపెట్టి మానవతా దృక్పథంతో ఆలోచించి పూలే,అంబేద్కర్,స్ఫూర్తితో ముందుకు నడుస్తూ వివధ రకాలైన ఉద్యమ నాయకులు ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నారు.మాదిగ కులాల కేంద్రంగా ప్రరంబమైనప్పటికీ విశాల సర్వజనిన సమస్యల పైన మానవియ కోణంలో, కుల, మతాలకు, అతీతంగా,సమాజంలో, సామాజికంగా ఆర్థికంగా అసమనతలకు, నిరాధారణకు, చిన్న పిల్లల గుండె ఆపరేషన్ వికలాంగులకు,వృద్ధుల, వితంతుల,పెన్షన్ పెంపుదల కోసం పోరాటం చేశారన్నారు. సమాజ హితం కోసం మందకృష్ణ చేసిన పోరాటం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక గుర్తించి పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు.పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగ అన్ని విధాలుగా అర్హుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తడ్కల్ క్లస్టర్ సహాయ కార్యదర్శిలు చిలుక గంగారం,తడ్కల్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రాజు,ఘనాపూర్ గ్రామ ఉపాధ్యక్షులు అనోక్,ప్రధాన కార్యదర్శి మేత్రి సాయిలు,మురుకుంజాల్ గ్రామ ప్రధాన కార్యదర్శులు మేత్రి రాజు,చాప్ట (బి) గ్రామ ఉపాధ్యక్షులు మోజేష్,దామర్ గిద్ద ప్రధాన కార్యదర్శి యోహాన్,పర్వయ్య,యాదయ్య, రమేష్,మనోహర్,రాజు,పవన్, అశోక్, శ్రీకాంత్, మాదిగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 31న భువనగిరి కి సంక కు డప్పేసుకొని తరలి రావాలి

## - బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ (బిజెఆర్)

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లోయస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని... జనవరి 31 న యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సన్నాహాక ప్రదర్శన ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగబోతుందని ఈ ప్రదర్శన జయప్రదం కోసం భువనగిరి పట్టణం నుండి మాదిగ వాడల నుండి తరలి రావాలనే పిలుపు తో భువనగిరి పట్టణం ఇందిరానగర్ వార్డు లో ఎమ్మార్పియస్ డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది.లక్ష డప్పులు వేల గొంతులమండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకుప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని మాదిగల శక్తిని చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది....ఈకార్యక్రమంలో ఇటుకల దేవేందర్ మాదిగ, బర్రె సుదర్శన్ మాదిగ, బండారు రవివర్ధన్ మాదిగ, బర్రె రమేష్ మాదిగ, పడిగల ప్రదీప్ మాదిగ,బాణోత్ భాస్కర్ నాయక్, కర్నాల రమేష్ మాదిగ దర్గాయి గణేష్,బండారు శివశంకర్ మాదిగ, గోపే రాజు మాదిగ, పెంబర్తి రాజు మాదిగ, కర్నాల బాబు ,కర్నాల లక్ష్మి మాదిగ బుశపక మనీష్ మాదిగ, బుశపక రవి మాదిగ, దండు నర్సింహా మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ లు తదితరులు పాల్గొన్నారు


## ముఖ్యమంత్రి రైతు భరోసా ఎక్కడ?

## టిఆర్ఎస్ కమలాపూర్ సోషల్ మీడియా కన్వీనర్ మాట్ల రాజ్ కుమార్



( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 28 కమలాపూర్)

ముఖ్యమంత్రి రైతు భరోసా ఎక్కడ అని టిఆర్ఎస్ కమలాపూర్ సోషల్ మీడియా కన్వీనర్ రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 న వేస్తామన్నారు. రైతు భరోసా ఎక్కడ పోయింది ?తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 26 అర్ధరాత్రి నుండి రైతులు ఖాతాలో రైతుల భరోసాడబ్బులు జమ అవుతాయని చెప్పిన మాటలు కేవలం మాటలు గానే మిగిలిపోయాయా! అని కమలాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ మాట్ల రాజకుమార్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా చరిత్రలో మిగిలి పోతున్నారు? కేవలం ఈ మాటలు గారడీలో కాలయాపన చేస్తూ ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తు న్నారు అని ఒక ప్రకటనలో తెలిపారు



## ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి28:హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామా స్థాయిలో ఆటో యూనియన్ స్వయంకృషి కమిటీ వేయడం జరిగింది అధ్యక్షులు అంబాల రమేష్, ఉపాధ్యక్షులు అంబాల రఘుపతి,క్యాషియర్ అంబాల దయాకర్, గౌరవ అధ్యక్షులు పోతిరెడ్డి,సదానందం లను ఎన్నుకోవడం జరిగింది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 29,జనవరి,2025

## బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్ జిల్లా, అర్బన్: ప్రజా గాయకుడు గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా మహబూబాబాద్ జిల్లా నెహ్రూ సెంటర్ యందు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తన ఆట, పాటలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గద్దర్‌పై సంజయ్ నోరు పారేసుకోవడం సరైంది కాదన్నారు.



ఈకార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీ జిల్లా యువజన అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి జిలుగులు భాస్కర్, యువ నాయకులు గండు కార్తీక్ గౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాజేష్ నాయక్, యూత్ నాయకులు చరణ్ కార్యదర్శి శ్యామ్ నాయక్, మండల అధ్యక్షులు రాంపల్లి నవీన్, గాంధీ విరన్న, శ్రీను, రాంపెల్లి నరేష్, ప్రశాంత్, అనిల్, మరికొందరు పాల్గొన్నారు.

## రైతు మహాధర్నాలో పాల్గొన్న బీబీనగర్ మండల బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.28)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–

నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రుణ మాఫీ,రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బిఆర్ఎస్ జంగ్ సైరన్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు మంగళవారం రోజున నల్లగొండలో నిర్వహించిన రైతు మహాధర్నాలో పాల్గొన బీబీనగర్ మండలం బిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల ప్రభాకర్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,భువనగిరి మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి,మండల మాజీ ఫోరమ్ అధ్యక్షులు మంచాల రవికుమార్,కొంతం భాస్కర్ గౌడ్,పిట్టల అశోక్,గోలి సంతోష్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ,జక్కినగేష్,దేవరకొండ



శ్రీనివాస్,ఎండి. మిట్టు,ఎర్ర శేఖర్ రెడ్డి,దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,బుయ్య కిషోర్,పొట్ట అంజి,శివ,కుశంల మురళి,ఆల్వాలకాటంగౌడ్,జక్కినరసింహ,కట్టనరేష్, మహేష్,శివ,నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్న శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28

మానుకోట జిల్లా కేంద్రంలో గల తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు అయి ఆరు నెలలు గడుస్తున్నా సందర్భంగా శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్. గత కొన్ని రోజుల క్రితం గంగారం మండల కేంద్రంలో మెగా క్యాంప్ నిర్వహించి మంత్రి సీతక్క, మానుకోట జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మన్ననలు పొందారు. ఈ సందర్భంగా శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు. మంగళవారం రోజు 15 మందికి ఉచిత ఆపరేషన్లు చేసి, శుక్లాలను తొలగించి వారికి నూతనంగా కంటిలో అద్దాలను అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ పేదవారికి ఉచితంగా పేదవారికి ఆపరేషన్లు చేయాలని, హైదరాబాద్ నుండి వచ్చి మహబూబాబాద్ జిల్లాలో హాస్పిటల్ ఏర్పాటు చేసి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నాను. మానుకోట జిల్లా కాకుండా ఏ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అయినా ఉచితంగా ఆపరేషన్లు చేసి పంపించడమే మా హాస్పిటల్ ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ అయిన రోగుల సహాయకులు మాట్లాడుతూ పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్‌యజమానియానికిధన్యవాదాలుతెలుపుతున్నాను. అనంతరం ఆపరేషన్ అయినా రోగులకు, వారికి సహాయకులుగా వచ్చిన వారికి న్యూట్రిషన్ కిడ్స్, భోజనం అందజేశారు. ఈ ఉచిత కంటి ఆపరేషన్ కార్యక్రమంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, భేరా సొసైటీ చైర్మన్, లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, మేనేజర్ ధారావత్ బాలు నాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోతు లక్ష్మణ్, అంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, వాంకుడోత్ వెన్నెల, దివ్య, సానియా మరియు శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ.







మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్‌జిల్లా కేంద్రంలోని మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ మీదగా అండర్ బ్రిడ్జి,మదర్ తెరెస్సా విగ్రహం, ఆర్టీసీ బస్ స్టాండ్ రోడ్డు,నర్సంపేట బైపాస్,వైస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం, మున్సిపాలిటీ కార్యాలయం ఇల్లందు మౌబాద్ ప్రధాన రహదారి మీదుగా తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,రవాణా శాఖ అధికారితో కలిసి జెండా ఊపి ప్రారంభించి బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు రవాణా భద్రతా వారోత్సవాలనుంచిమాసోత్సవాలుగానిర్వహిస్తున్నా యనిఉన్నారు.ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,రోడ్డు ప్రమాదాల కారణంగా నష్టపోతున్న వారిలో 60 నుంచి 70 శాతం యువతే ఉన్నారని తెలిపారు.కాబట్టి రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల కుటుంబానికి కలిగే నష్టాన్ని ఎవరు ఎవరు పూడ్చలేరని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని రోడ్డుపై ప్రయాణం చేయాలని జిల్లాను యాక్సిడెంట్స్ ఫ్రీగా మార్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇటీవల కాలంలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామని,రాష్ డ్రైవింగ్ చేసి కష్టాలపాలవకుండా బాధ్యతగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని చెప్పారు.పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఒకసారి తమ ఆలోచించాలని,గుర్తు చేశారు.పదో తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డు భద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు.రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగానడుచుకోవాలని సూచించారు జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానం చేసి హెల్మెట్ ను బహుకరించారు.నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు,టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య,ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి,డీసీఆర్బీఇన్స్పెక్టర్‌సత్యనారాయణ,బయ్యారంసీఐరవి,సైబర్‌క్రైమ్ఇన్స్పెక్టర్‌వెంకటేశ్వర్లు,ఇన్స్పెక్టర్‌శంకర్,ఇతరఅధికారులుపోలీసుసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎల్పీ మీడియా పాయింట్
## రామచంద్రు నాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే కామెంట్స్



జనసముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిచ్చి ఎక్కి మాట్లాడుతుండు
ఆయన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాదు పిచ్చి ప్రవీణ్
ఆయనకు తలపై వెంట్రుకలే కాదు,లోపల బ్రెయిన్ కూడా లేదుకేసీఆర్, కేటిఆర్ దగ్గర మార్కులు కొట్టేయాలని చూస్తుండుఅందుకే పార్ములా ఈ కార్ రేసులో సీఎం రేవంత్ రెడ్డి పై కేసు పెట్టాలని అంటుండు
కేసీఆర్ గడీలు, పామ్ హౌస్ బద్దలు కొడతామని ఈ రోజు వాళ్ళు మీకు మంచి అయ్యారా?
బి ఎస్ పి పార్టీలో చేరి ఆ పార్టీ నిధులు ఏవిధంగా స్వాహా చెసిండో అందరికి తెలుసు మిమ్ముల్ని నమ్మిన దళిత, గిరిజన బహుజ బిడ్డలను మోసం చేసిండు
కేసీఆర్ ఇచ్చే డబ్బుకు కక్కుర్తి పడి పార్లమెంట్ సీటు కోసంనమ్ముకున్నదళితబహుజనబిడ్డలనునట్టేట ముంచారు
పోలీసు అధికారి గా స్వేరోస్ స్థాపించి ఏ విధంగా గురుకులాలను భ్రష్టు పట్టించాడో తెలుసు
కేటిఆర్ పార్ములా ఈ కార్ రేసులో ఎలాంటి అనుమతి లేకుండా విదేశాలకు తరలించారు.
సీఎం రేవంత్ రెడ్డి కారణంగా నే పార్ములా ఈ కార్ రేసులో రాష్ట్రానికి నష్టం వచ్చిందని సిగ్గులేకుండా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతుండు
అహర్నిశలు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం కోసం కష్ట పడి పని చేస్తుండుఇప్పటికైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి
లేదంటే ప్రజలు మిమ్ముల్ని తరిమి కొడతారు.

## కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి. ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.
## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక బట్టు అంజయ్య భవన్ లో ఫిబ్రవరి 20 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శిసందర్భంగాగౌని ఐలయ్య మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యం ఇంటిట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు పద్నాలుగు నెలలు గడుస్తున్న పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారయిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన ఐదు గ్యారంటీలలో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదని. తెలంగాణ ప్రజల భవిష్యత్తుని బంగారు బాటలో నడిపిస్తామని గొప్పగా చెప్పిన మాటలన్నీ ఒక్కొక్కటి పేల పిండివలే గాల్లో కలిసిపోతున్నాయన్నారు. నిరంకుశపాలకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న ప్రజాస్వామిక పాలన మాటలకే పరిమితమైందని,కేసీఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పటే విధంగా పాలిస్తామని ఊరువాడ చాటింపు చేసిన కాంగ్రెస్ పాలనగతపాలకులుఅడుగుజాడల్లోనడుస్తుందన్నారు. రైతుబంధుని తమ అధికారంలోకి రాగానే ప్రతి ఎకరానికి 15000 చెల్లిస్తామని ప్రకటించి కేవలం 12 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పి తన వాగ్దానం నుండి వైదొలిగిందని,ఆడిన మాట



తప్పిందని,
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరు పారదర్శకంగా సాగకుండా స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల ,తదితర ప్రజాప్రతినిధులు కూడా కమిటీని పేదలకు ఇచ్చిన ఇళ్లను ఇంటి స్థలాలను ఫైనల్ చేస్తుందని రేవంత్ సర్కార్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోపే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తారన్నా సర్కార్ ఈ 14 నెలల కాలంలో నిండా 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న సుమారు నాలుగు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి సుమారు 40 లక్షల నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో ఉపాధి హామీ కల్పించాలన్నారు. అదేవిధంగా పోడు ప్రజలు సాగు చేసుకుంటున్నటువంటి దాదాపు పదిలక్షల పోడు భూములు అన్నింటికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఆరు గ్యారెంటీలు ప్రకటించింది వాటి కొనసాగింపులు చేపట్టిన ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలనను వాగ్దానం చేసిందని,ప్రశ్నించే గొంతుకులను పరిరక్షిం చడమే తమ కర్తవ్యం గా చెప్పుకుందనోకానీ ఆరు నెలల కాలం గడవకముందే దేశంలో పేరు కలిగిన మేధావి ప్రొఫెసర్ జి హరగోపాల్, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు సంధ్యతో పాటు వందలాది మంది విప్లవ సంస్థ నాయకులను కార్యకర్తలపై కుట్ర కేసులు మోపుతూనే వస్తున్నదన్నారు. గత ప్రభుత్వాల వలె బూటకపు ఎన్కౌంటర్లు ఇటీవల ములుగు ఎన్కౌంటర్ వరకు కొనసాగుతూనే ఉన్నాయని జీవించే హక్కులు కాలరాస్తుందని,ఈ నియంతృత్వ ఫాసిస్టు విధానానికి స్వస్తి చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికివేలాదిగాతరలిరావాలనిపిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య మోకాళ్ళ మురళీకృష్ణ నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు జడ సత్యనారాయణ గుజ్జు దేవేందర్,హలవత్ లింగ్య, పుల్లన్న, ఇడంపాక శ్రీశైలం, యాకన్న, ఉడుగుల లింగన్న,ఊకె పద్మ, మాదంశెట్టినాగేశ్వరరావు, పూణెం బిక్షం, తుడుం వీరభద్రం, గజ్జి లింగన్న, తిరుపతమ్మ, చారి హరీష్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్నహోప్ స్టెప్స్ ఫౌండేషన్ బృందం.
## దివ్యాంగుల బాలికకు మూడు చక్రాల వీల్ చైర్ అందించిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్.

జనసముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగ బాలికకు వీల్ చైర్ ను వితరణగా అందించారు.
పుట్టుకతోటే దివ్యాంగురాలైన అపర్ణ కనీస వీల్ చైర్ కొనే స్తోమత లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. దాతల ఆపనాస్తం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో అపర్ణ ఆర్థిక స్థితిగతులను జీవన శైలిని చూసి చలించిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్ వారు అపర్ణకు వీల్ చైర్ ను వితరణ అందించారు. అనంతరం హోప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగ వెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, దివ్యాంగురాలైన అపర్ణ కుటుంబ నేపథ్యం మొత్తం కష్టాలతో నెట్టుకొస్తుందని అలాంటి కుటుంబంలో చిన్నారి అపర్ణకు వీల్ చైరు అందించడం మా వంతు బాధ్యతగా భావించామని వారు పేర్కొన్నారు. అలాగే సామాజిక సేవా



కార్యక్రమాల్లో హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ముందు వరుసలో ఉంటుందని ఇప్పటివరకు 150 పై చీలుకు వీల్ చైర్లను అందించామనిభవిష్యత్తులోకూడాఇలాంటిసేవాకార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని అలాగే చిన్నారి అపర్ణకు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హోప్ స్టెప్స్ సభ్యులు బషీర్,శ్రీనివాస్,శ్రీకాంత్,వినయ్‌తదితరులు పాల్గొన్నారు..

## ఈ మొక్కలు మా అమ్మలకే అంకితం

- **హరిత మిత్ర అవార్డు గ్రహీత.**
- **దైద వెంకన్న,ప్రిన్సిపాల్ అశోక్ కుమార్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పాత కలెక్టర్ ఆఫీస్ లో ఉన్న గురుకులం కాలేజీలో ఫేర్వల్ పార్టీ సందర్భముగా వారి అమ్మల పేరుతో 300 పువ్వులా మొక్కలు షో మొక్కలు నాటారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు అమ్మ హరిత దీక్షలో భాగంగా అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పంతో 300



మొక్కలు నాటమని తెలిపారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొక్కల సంరక్షకులు దైద వెంకన్న లు మాట్లాడుతూ....... మేము ఈ రోజు మా అమ్మల పేరుతో మొక్కలు నాటి ఈ మొక్కలను మా అమ్మ లకే అంకితం ఇస్తున్నాము. ఈ మొక్కలను మేము కంటికి రెప్పలగా కపడుకుంటామని అన్నారు.ఇంత అందంగా జీవిస్తున్నము అంటే కారణం అమ్మ. నరేంద్ర మోడి గారు గొప్ప మనసుతో ఆలోచించి అమ్మ పేరుతో మొక్కలు నాటి అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. అమ్మను ఎవ్వరైనా చిన్న చూపు చూడరు కాబట్టి అమ్మ పేరుతో మొక్క నాటితే అమొక్కను తప్పకుండాకపడుకుంటారుకాబట్టిఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు.విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.28)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ ప్రకటించిన సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం విద్యార్థి దశ నుంచే ఎన్నో ఉద్యమాలు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన శంతన్ రామరాజు దంపతుల జన్మదిన వేడుకలు.

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ దంపతులు
- రెడ్ కార్పెట్ పరిచి, టపాసులు కాల్చి ఆహ్వానం పలికిన శంతన్ రామరాజు
- నాకోసం కష్టపడ్డవారిని కంటికి రెప్పలా కపడుకుంటానన్న ఎమ్మెల్యే.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర బీసీనేత శంతన్ రామరాజు జన్మదిన వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరాం నగర్ బీసీ కాలనీలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానుకోట ఎమ్మెల్యే ఉమా మురళీ నాయక్ దంపతులకు అపూర్వస్వాగతం లభించింది. శాలువాకప్పి, బొకే ఇచ్చిన అనంతరం టపాసులు పేలుస్తూ 'రెడ్ కార్పెట్" పరిచి, గజమాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. తన అనుచరుడు శంతన్ రామరాజు దంపతుల ఇరువురి పుట్టినరోజు ఒక్కరోజే కావడం పట్ల ఎమ్మెల్యే ఆశ్చర్యానందాన్ని వ్యక్తంచేశారు. కేక్ కట్ తినిపించి ఇద్దరినీ ఆశీర్వదించారు. బోజనానతరం ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అత్యదిక మెజారిటీతో ఎమ్మెల్యేగానన్నుగెలిపించినమానుకోట నియోజకవర్గ ప్రజలకు జన్మజన్మలకూ రుణపడి వుంటానన్నారు. నాగెలుపులో ముఖ్యభూమిక పోషించిన శంతన్ రామరాజు లాంటి నిఖార్సైన పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గత రెండున్నర దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసాడని కొనియాడారు. ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయి ఎన్నోఒడిదుడుకులుఎదుర్కొన్నాతాను నిర్దేశించుకున్న లక్ష్యం కోసం అహర్నిశలూ పనిచేస్తున్న శంతన్ రామరాజుకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజల ఆశీర్వాదంతో వచ్చే నాలుగేళ్లలో మానుకోటను అన్ని రంగాల్లోఅభివృద్ధిపరిచి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మారుస్తానని అన్నారు.

శంతన్ రామరాజు మాట్లాడుతూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే మురళీ నాయక్ అని అన్నారు. ప్రజల ఆశీస్సులతో త్వరలోనే ఖాయంగా మంత్రిపదవి వరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మురళీ నాయక్ నాయక్ హయాంలో నాలాంటి ఉద్యమకారులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో

శనిగపురం మాజీ సర్పంచ్ రామరాజు భిక్షపతి, తెలంగాణ ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, నారాయణ్ సింగ్, గోనె శ్యామ్ రావు, ఆంధ్రప్రభ స్టాఫర్ మహ్మద్ సుభాని, సీనియర్ జర్నలిస్ట్ గౌర్రె చిట్టిబాబు, రామరాజు సాగర్, ఆవేశ్ కుమార్, చిట్టిమల్ల శ్రీమన్, చుక్క శ్రీనివాస్, బండి శ్రీహరి, వేల్పుల లక్ష్మణ్, విష్ణు, బోయిని విజయ్, లకావత్ కిషన్,సురేష్, రాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి
## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్ జిల్లా లో కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా పరిషత్ నేరడ చిన్న గూడూరు, కేజీబీవీ నేరడ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించినారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఉత్తమమైన ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికిచేరుకోవాలని విద్యార్థులని, ఉత్తేజపరిచినారువిద్యార్థులు కేవలం పాస్ వరకే కాకుండా ఉన్నతమైనటువంటి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు వంటగది, ఆహార పదార్థాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించినారు. పదవతరగతివిద్యార్థులు భవిష్యత్తులో తీసుకోవలసిన కోర్సుల గురించి కూడా వారికి క్యారియర్ గైడెన్స్ ని అందజేయాలని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కోరారు.

ప్రభుత్వం వసతి గృహాల్లో అమలు చేస్తున్న మెనో చాట్ ప్రకారం ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకుపరిశుభ్రమైనవాతావరణంకల్పించాలని, మంచి పోషకాహారం అందించాలని, నేరడ గ్రామం కురవి మండలం, చిన్నగూడురు మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలిక వసతి గృహం పరిసరాలను, విద్యార్థినీలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం చిన్నగుడురు మండల కేంద్ర హైస్కూల్లోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు,

కచ్చితంగా మెనూ పాటించాలని, పదవతరగతి విద్యార్థుల రోజువారి గ్రాండ్ టెస్టుల ఉత్తీర్ణతను పరిశీలించారు. ఉత్తీర్ణత శాతం ఇంకా పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు,

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పగిడిపల్లి లలిత, స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఉపాధ్యాయులు, వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి భగవాన్ రెడ్డి





జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 28:

మంచిర్యాల జిల్లాలో విస్తరించి ఉన్న అడవులు, ప్లాంటేషన్ లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఇందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్ఓ) భగవాన్ రెడ్డి అన్నారు, మంగళవారం రోజున జైపూర్ అటవీ ప్రాంతంలోని వాచ్ టవర్ వద్ద అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ లా సంయుక్త సమావేశం నిర్వహించారు, మంచిర్యాల జిల్లా పరిధిలోని మంచిర్యాల చెన్నూర్ అటవీ డివిజన్ లో అటవీ అభివృద్ధి సంస్థ (టీ జి ఎఫ్ డి సి) చెందిన అటవీ శాఖ సిబ్బందికి అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు, మంచిర్యాల చెన్నూర్ డివిజన్ అటవీశాఖ అధికారి కే సర్వేశ్వర్ మాట్లాడుతూ అటవీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఇప్పటినుండి వేసవికాలం ముగిసే వరకు అడవులు అగ్ని ప్రమాదాలకు గురి కాకుండా నివారణ చర్యలు తీసుకుంటూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ అంకితభావంతో విధులను నిర్వహించాలని ఒకచోట నిప్పుంటించి దానిని ఎలా ఆర్పాలో సిబ్బందికి వివరించారు, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారులు రత్నాకర్ రావు (మంచిర్యాల) శివ కుమార్ (చెన్నూర్) సదానందం (కోటపల్లి) అప్పలకొండ (నీల్వాయి) అనిత (దేవపూర్) సుభాష్ (లక్సెట్టిపేట) టీ జి ఎఫ్ డి సి మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, మంచిర్యాల ఫైర్ స్టేషన్ ఆఫీసర్ రమేష్ బాబు, అటవీశాఖ అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# త్రిషకు భద్రాద్రి రాముని ఆశీస్సులు అభినం దిస్తున్న వుమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు.

జనసముద్రంజనవరి28
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

- భద్రాచలంలో మోటార్ సైకిల్ ర్యాలీ

వరల్డ్ కప్ అండర్ -19 క్రికెట్ టోర్నమెంట్ లో భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష మెరుపు వేగంతో సెంచరీ చేసి వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. త్రిష చాటిన ప్రతిభతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు.






నెహ్రూ కప్ క్రికెట్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ జరిపి త్రిష కు తమ సంఘీభావాన్ని తెలిపారు. స్థానిక క్రికెట్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ.. మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, యూబీ సెంటర్, రామాలయం రోడ్డు మీదుగా సాగింది. జయహెూ త్రిష అంటూ... క్రికెట్ అభిమానులు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన గొంగడి త్రిష... ప్రపంచ స్థాయిలో తన ప్రతిభ చాటటం భద్రాచలానికే గర్వకారణం అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, సీనియర్ క్రికెటర్ బుడగం శ్రీనివాస్, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపకులు ముర్ల రమేష్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు,నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు ), సభ్యులు పూనేం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సరెళ్ల నరేష్, దొడ్డిపట్ల కోటేశ్వరరావు, స్పైసీ రామకృష్ణారెడ్డి, బలుసు సతీష్, ఉడతా రమేష్, క్రికెటర్స్ ఆనంద్ పాల్, ప్రవీణ్, ప్రసాద్, గూటాల శ్రీనివాస్, మదర్ తెరిసా బ్లడ్ డోనర్స్ మురళి తదితరులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# రైతు ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.28)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-

నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాకు భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్‌రెడ్డిఆధ్వర్యంలోపలువురుబిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశంలోని ముస్లింలు వక్ఫ్ ఆస్తుల పట్ల కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించాలి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28

మహబూబాబాద్ పట్టణంలోని ఈద్గా బజారులో ముస్లిం జేఏసీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ-

కేంద్ర ప్రభుత్వం "వక్ఫ్ ఆస్తుల సంరక్షణ చట్ట సవరణ బిల్లు"ను పార్లమెంటులో ప్రవేశ పెట్టుటకు నియమించిన "జాయింట్ పార్లమెంటరీకమిటీ" నిన్న ఏకపక్షంగా పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టుటకు చేసిన తీర్మానం అ ప్రజాస్వామం.... అన్యాయం అన్నారు.

తమ ఎన్డీఏ పక్షం లోని 16 మందితో,విపక్ష పార్టీల 10మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడమే మోసపూరితం.ఎలాగైనా ముస్లింలను అణిచివేయాలని, వాళ్ళ" ఆస్తులను" ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టబోతోంది. ముస్లింల ఆత్మస్థైర్యాన్ని" దెబ్బ తీయాలనే కుట్రను పన్నుతోంది. ఈ బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా ముస్లింలలో అలజడి రేపడంతోపాటు, ముస్లింలను భయభ్రాంతులకు గురిచేసి ఈ ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్ళ సందర్భంగా "వక్ఫ్ భూముల ఆస్తులను నిర్వీర్యం చేసే"చట్టాన్ని తీసుకొచ్చి ఆర్ఎస్ఎస్ ను దీన్ని కానుకగా ఇవ్వాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

బి.జె.పి. ప్రభుత్వ పన్నాగాని ముస్లింలందరూ ముక్తకంఠంతోఖండించడం"తోపాటు, రానున్న రోజులలో ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా రోడ్ల మీదికి వచ్చి, తమ నిరసనలను తెలియజేయాల్సిన అవసరం ఉంది. వీధి పోరాటాలకు సైతం సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. బిజెపి అరాచకాన్ని ఇలాగే వదిలేస్తే, రాబోయే రోజుల్లో "ముస్లింలకు సొంత ఆస్తులు" లేకుండా, చేసే ప్రమాదం ఉంది. అందుకే జే.పీ.సీ. సమర్పించబోయే నివేదికను దేశంలోని ప్రతి ముస్లిం నిరోధించాలి. వీలైతే ఎంతకైనా తెగించి పోరాడడానికిసిద్ధపడాల్సినసమయంఆసన్నమైంది.అనిఅ న్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి ఫజల్, ఎగ్బాల్, సయ్యద్ అజీజ్, నవీద్ ఖాన్, జుబేర్ ఖాన్, ఫిరోజ్ ఖాన్ , అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా కళాకారులకు సన్మానం




జనసముద్రం న్యూస్, జైపూర్ జనవరి 28:

సింగరేణి కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఆటలు పోటీలలో గెలుపొందిన అధికారులకు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు, జనవరి 14, 15 తేదీలలో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్ 2024-2025 పోటీలలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి పాల్గొన్న బి రవీంద్ర కుమార్ స్వామి ఫోర్ మెన్ ఎలక్ట్రికల్ (వేణు గానం) విభాగంలో, బి శ్రీనిధి సీనియర్ అసిస్టెంట్ (కర్ణాటక సంగీతం )లో మొదటి బహుమతి గెలుపొందారు, సింగరేణి జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఇంచార్జ్ ఈడి (హెడ్ అఫ్ ది ప్లాంట్) కే శ్రీనివాసులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కళాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు, కోల్ ఇండియా స్థాయిలో బహుమతులు గెలుపొందిన బి రవీంద్ర కుమార్, బి శ్రీనిధి తండ్రి, కూతురు కావడం సంతోషించదగ్గ విషయమని, జాతీయస్థాయిలో సింగరేణి కంపెనీ పేరును నిలబెట్టారనిరవీంద్ర కుమారస్వామి వృత్తిలో నిజాయితీగా పని చేస్తారని వీరిని ప్రస్తుత తరం ఉద్యోగులు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు, ప్రతి ఉద్యోగి ప్రతి వ్యక్తి ఏదో ఒక కలలో ప్రావీణ్యం సాధించాలని ఉద్యోగులు తమ రోజువారి జీవితంలో ఎంతో కొంత పని ఒత్తిడి గురవుతారని లలిత కళల ద్వారా మానసిక ఉల్లాసం ఆనందం పొందవచ్చును అన్నారు ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ (ఓ &ఏం) జెన్ సింగ్, సి ఎం ఓ ఏ ఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏటీఎం (ఫైనాన్స్) సుధాకర్, ఏజీఎం (ఈ & ఎం) మదన్మోహన్, డీజీఎం పర్సనల్ అజ్మీనతుకారం పాల్గొన్నారు

# క్రీడ స్థలానికి స్థల సేకరణ




జన సముద్రం న్యూస్, జైపూర్ జనవరి 28:

సింగరేణి ప్రభావిత గ్రామాలైన ఇందారం, టేకుమట్ల గ్రామాల ప్రజల , యువకుల సౌకర్యార్థం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో క్రీడామైదానం ఏర్పాటుకు మంగళవారం రోజున సింగరేణి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడంజరిగింది, స్థానిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి అధికారులను కలిసి విన్నవించిన వారు పట్టించుకోకపోవడంతో, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకుపోవడంతో సింగరేణి అధికారులతో మాట్లాడి త్వరగా గ్రౌండ్ ఏర్పాటు చేయాలని ఆదేశించినందుకు వారికి ఇందారం టేకుమట్ల గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువకులు పాల్గొన్నారు

# అదిలాబాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా కుష్బూ గుప్తా



ఖానాపూర్ నియోజకవర్గం
జన సముద్రం న్యూస్ జనవరి 28

అదిలాబాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా ఉట్నూర్ ఐటీడీఏ పిఓ కుష్బూ గుప్తా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల మున్సిపల్ పాలకవర్గం గడువు పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇందులో భాగంగా అదిలాబాద్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తను నియమించింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 29,జనవరి,2025

# దుష్ప్రచారాలు చేసే నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

## ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో నియోజకవర్గ ముస్లిం సంఘాల ఫిర్యాదు

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 28

ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పై కావాలని రెచ్చగొట్టే విధంగా వాక్యాలు చేసి ఆ వాక్యాలను సోషల్ మీడియాలో కావాలని పెట్టిన బిఆర్ఎస్ కార్యకర్త ఇర్ఫాన్ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి తగిన శిక్ష పడేలా చేయాలని నియోజకవర్గంలోని అన్ని మైనారిటీ ముస్లిం సంఘాలు మంగళవారం రోజున ఖానాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం ఎమ్మెల్యే అయినటువంటి వ్యక్తిని రెచ్చగొట్టేలా ప్రవర్తించి కోపం వచ్చేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ మండల ముస్లిం నాయకులు అన్నారు. బిఆర్ఎస్నాయకులఅండదండలతోచెలరేగుతున్నటువంటి వ్యక్తులను. వెంటనే అరెస్టు చేసి వారిపై తగిన చర్య




తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ జాఫర్ .సయ్యద్ కరీం యూసుఫ్ ఖాన్. మహమ్మద్ జహీర్. మహమ్మద్ ఖాన్. మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇసాక్. షబ్బీర్ పాషా. పాటు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించిన దంతాలపల్లి పోలీసులు




జనసముద్రం న్యూస్ జనవరి -28
జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డునిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని.దంతాలపల్లి మండల ఎస్సైపిల్లల రాజు అన్నారు.

వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు.జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా దంతాలపల్లి మండలంలోని సంబంధించిన వివిధ గ్రామాల యువత మరియు ప్రజలు పాల్గొన్నారు

# సేవ్ గురుకుల్ అంటూ ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.28)
జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ లో గురుకుల పాఠశాల కళాశాల భూములు 26 ఎకరాలు ఉందని వాటిని స్వాధీనం చేసుకుని జిల్లా పరిషత్ బాలుర,బాలికల పాఠశాలను గురుకులంలో విలీనం చేసి పెద్ద క్యాంపస్ గా అభివృద్ధి చేయాలని పలువురు పూర్వ విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

ఈమేరకు సీఎంకి,మంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎమ్మెల్సీలకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఉత్తరాలను పంపించారు.



# క్రీడా పోటీలకు ఎంపిక





జనసముద్రం న్యూస్, జైపూర్ జనవరి 28:
జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామానికి చెందిన ఈసం రమేష్ స్వప్న దంపతుల కుమార్తె సంజన అండర్ 17 క్రికెట్ పోటీలకు ఎంపికైనందుకు గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ గోనె నరసయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సంజన జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని తెలుపడంతో పెద్ద పెల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ తన వంతుగా 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్టు టేకుమట్ల గ్రామం నుండి అండర్ 17 క్రీడా పోటీలకు ఎంపికైనందుకు తనవంతుగా 5000 రూపాయలను అందజేస్తున్నట్టు మాజీ సర్పంచ్ గోనె నరసయ్య తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు అధికారులు పాల్గొన్నారు

# నల్లగొండ రైతు మహాధర్నాకు బయలుదేరిన బిఆర్ఎస్ భువనగిరి మండల నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.28)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
రుణమాఫీ రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేకి కాంగ్రెస్ సర్కార్ పై నలగొండకు భారీ బహిరంగ సభకు భువనగిరి మండలం నుండి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ సర్కార్ మోసాలను రైతులకు భరోసాగా మేమున్నామంటూ భువనగిరి మండలం నుండి నల్గొండకు మహా ధర్నాకు బయలుదేరినారు.బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిరు.రైతులది పాపము తలిగి మద్యాంతరంగా ప్రభుత్వం కూలిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్,మాజీ జెడ్పీటీసీ సందెల సుధాకర్,జిల్లా నాయకులు బాల్గురి మధుసూదన్ రెడ్డి,జక్క రాఘవేంద్ర రెడ్డి,ర్యాకల శ్రీనివాస్,పుట్టా విరేష్ యాదవ్,సింగిరెడ్డి నర్సిరెడ్డి,బుచ్చిరెడ్డి,శేఖర్,రాసాల మల్లేష్,అంకర్ల మురళి,మట్ట ధనంజగౌడ్,గూడూరు శేఖర్ రెడ్డి,జనగామ మహేష్, రాసాల శేఖర్,పల్లెపాటి కొండల్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున నల్లగొండకు బయలుదేరారు.బి

# గద్దర్ అవార్డును వ్యతిరేకిస్తే బండి సంజయ్ ఇంటి ముందు చావు డప్పు మోగిస్తాం...

## - టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్

(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి జనవరి 28)
హుజురాబాద్:ప్రజా నౌక గద్దర్ జాతికి చేసిన సేవను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ గద్దర్ ను కించపరిచేలా మాట్లాడడం హేయనీయమని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ అన్నారు. గద్దర్ కు పద్మశ్రీ అవార్డు సిఫార్సును వ్యతిరేకించిన బండి సంజయ్ మాటలను ఆయన ఖండించారు. గద్దర్ దళిత సామాజిక వర్గం మాల కుటుంబంలో పుట్టి తనకోసం ఏ రోజు పనిచేయలేదని, పేద, పీడిత, బడుగు, బలహీన వర్గాల కోసమే ఆయన పోరాటం కొనసాగించారన్నారు. గద్దర్ బిజెపి వాళ్ల మీద దాడులు చేయాలని ఎక్కడ ప్రకటించలేదని, కానీ ప్రతిసారి బిజెపి వాళ్లు గద్దర్ పై కుట్రలు చేస్తూనే



ఉన్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటివి మానుకోవాలని మతతత్వ వాదులను హెచ్చరిస్తున్నామన్నారు. గతంలో ప్రభుత్వానికి, మావోయిస్టులకు జరిగిన చర్చలలో కూడా క్రియాశీల పాత్ర పోషించిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ నినాదాన్ని తారాస్థాయికి చేర్చేలా గద్దర్ ప్రముఖ పాత్ర పోషించాడన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వయంగా దేశ ప్రధాని గద్దర్ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేస్తే బండి సంజయ్ విమర్శించడం సిగ్గుచేటన్నారు. గద్దర్ మరణానంతరం ప్రధానమంత్రి మోడీ వారి కుటుంబానికి గొప్ప వ్యక్తి అని లేఖ రాసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. పద్మశ్రీ అవార్డుకు గద్దర్ ఎంపిక చేయడానికి అడ్డుకోవాలని చూస్తే బండి సంజయ్ ఇంటి ముందు దళితులమంతా వెళ్లి చావు డబ్బు కొట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గద్దర్ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులున్నారు.

# 2.కోట్ల 20.లక్షల రూపాయల నిధులు మంజూరు

**- ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోటోలకు క్షీరాభిషేకం.**
**- బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్.**

జనసముద్రం న్యూస్ కోహెడ జనవరి 28:
( కోహెడ ప్రసాదరావు )
సిద్దిపేట జిల్లా కోహెడ మండలానికి ఈజీఎస్ నిధుల క్రింద రెండు కోట్ల 20 లక్షల రూపాయలను మంజూరీ చేసిన ప్రధానమంత్రి మోడీ కేంద్రమంత్రి స్థానిక పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చిత్రపటాలకు మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షులు జాలిగాం శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇద్దరి చిత్రపటాలని పెట్టి పాలతో అభిషేకం చేసే కృతజ్ఞతలు తెలియజేశారు.

కేంద్ర మంత్రి స్థానిక పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కి కోహెడ మండలంలోని 27.గ్రామాలకు ఈజీఎస్ స్పెషల్ గ్రాంట్స్ క్రింద సిసిరోడ్లు మంజూరుకోసం అనునిత్యం ఖమ్మం వెంకటేశం కేంద్ర మంత్రి సంజయ్ దగ్గరకు వెళ్లిన ప్రతిసారీ కోరిన నేపథ్యంలో చాలాసార్లు వర్క్ ప్రతిపాదనలు కలెక్టర్ కు పార్లమెంట్ సభ్యుడు పంపినప్పటికి గత ప్రభుత్వాలు ప్రొసీడింగ్ రానీయకుండాఅడ్డు తగిలాయని ఆయన అన్నారు.



పట్టువదలని విక్రమార్కుడు గా వెంటపడి కేంద్ర మంత్రి బండి సంజయ్ తిరిగి మళ్ళీ గత నెల 15న కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపినాడని తెలిపారు. దీంతో ఈనెల 27 తేదీన 27 గ్రామాలకు 2.కోట్ల 20.లక్షల సిసిరోడ్లకు ప్రొసీడింగ్ మంజూరు లభించాయని తెలిపారు. మంజూరి తెప్పించిన కేంద్ర మంత్రి సంజయ్ కు, అన్ని గ్రామాలకు వచ్చేలా కష్టపడిన ఖమ్మం వెంకన్న కు కృతజ్ఞతలు బిజెపి మండలశాఖ తరుపున తెలిపారు. అన్ని పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా కొబ్బరికాయాలు కొట్టించి ప్రారంభిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మ్యాకల చెంద్రశేఖర్ రెడ్డి, ద్యాగాటీ సురేందర్, మ్యాకల రజినీకాంత్ రెడ్డి, చేను తిరుపతి,బొమ్మగాని శివకుమార్,అన్నడి లక్ష్మ రెడ్డి, చిగురు రాజిరెడ్డి,నరాల శ్రీకాంత్, అన్నడి మధుసుధన్ రెడ్డి, ఏడుమల రాజు,జాలిగాం సంపత్,నాగు అజయ్,గంగాడి అనిల్ రెడ్డి,ఖమ్మం రాజు,తుపాకుల లక్ష్మణ్ శాతవేణి హరీష్,పుట్ట లక్ష్మణ్, శ్రావణపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ ను వ్యతిరేకిస్తూ మహబూబాబాద్ లో నిరసన.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28
మహబూబాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఈనెల 24న విడుదల చేసిన ఏకీకృత పెన్షన్ విధానం యుపిఎస్ అమలుకు సంబంధించిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ మంగళవారం దేశవ్యాప్త నిరసన చేపట్టాలని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఎన్ ఎం ఓ పి ఎస్ సెక్రటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ ఇచ్చిన పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ముందు కార్యాలయ పని వేళల అనంతరం అంబేద్కర్ సాక్షిగా నిరసన కార్యక్రమాన్ని ఉద్యోగులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సి పిఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శి ఎస్ కె మొబిన్ అహ్మద్ మాట్లాడుతూ



2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు పాత పెన్షన్ లేకపోవడం దారుణం అన్నారు. తక్షణమే 2004 తర్వాత నియామకమైన ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా మున్సిపల్ జేఏసీ నాయకులు సింగు రమేష్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కె వెంకటరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టీ.కే స్వరూపారాణి

అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పూస శ్రీనివాస్ మరియు న్యాయ శాఖ ఉద్యోగులు కళ్యాణ్ ఎం జె రెడ్డి సత్యనారాయణ శివకుమార్ వీరలక్ష్మి రుచిత , భారత రమేష్, కె రాజు తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జబర్ధస్త్' రాజమౌళి కి డాక్టరేట్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 28
మహబూబాబాద్ జిల్లాలో'జబర్ధస్త్' రాజమౌళికు ఈ రోజు రవీంద్రభారతిలో న్యూ లైఫ్? థియోలాజికల్? యూనివర్శిటీ, హైదరాబాద్? వారు డాక్టరేట్? అందజేసింది. ఛైర్మన్? డాక్టర్? జోసఫ్?పలంగి, ఎగ్జిక్యూటివ్? డైరెక్టర్? శామ్యూల్? చేతులమీదుగా డాక్టరేట్? పత్రాలను.అందుకున్నారు పూర్తి పేరు గడ్డం రాజమౌళి, తండ్రి : తిరుపతి , తల్లి పేరు : రాజమ్మ, భార్య : సావిత్రి, పిల్లలు: భానుశ్రీ, రాఘవేంద్ర, విద్యార్హతలు: బి.ఏ. బిఈడి, సెల్: 99086 53374, **జన్మస్థలం:** గ్రామం జంగిలిగొండ, మండలం మహబూబాబాద్, జిల్లా మహబూబాబాద్. విద్యాభ్యాసం:5వ తరగతి వరకు జంగిలిగొండ, 6వ తరగతి వీఎస్ లక్ష్మీపురం, 7వ తరగతి, నుంచి ఇంటర్మీడియేట్, డిగ్రీ మహబూబాబాద్, బీఈడీ బోనగిరి.

**కళారంగం:** చిన్నతనంలోనే గ్రామంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమంలో స్వరం మార్చి మాట్లడి నవ్వులు పూయించాడు. విద్యాదశలోనే ఆటాపాటలతో చిన్న చిన్న ప్రదర్శలు ఇచ్చారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్లో వివిధ కళాప్రదర్శనలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు.

**నటన రంగం :** చిన్న చిన్న కార్యక్రమాలలో ప్రారంభించిన తన నటనా ప్రస్థానం బుల్లితెర వెండితరకు చేరింది. ఈటీవీలో ప్రసారమవుతున్న 'జబర్ధస్త్'లో 2014లో ప్రవేశించి 450స్కిట్లు



చేశారు. జబర్దస్త్ రాజమౌళిగా పేరొచ్చింది. మాటీవీ ప్రసారమవుతున్న 'కామీడిస్టార్'లోని 2023 సంవత్సరంలో 25ఎఫ్సోడ్లో, ఎన్టీవీలో ప్రసారమవుతున్న '90ఎంఎల్ నాగులు'లో 2019లో 150ఎఫ్సోడ్లో హస్యనటుడుగా పని చేశారు.

**ప్రదర్శనలు :** 15 విదేశాల్లో, ఇతర రాష్ట్రల్లో అనేక ప్రదర్శనలిచ్చాడు. సుమారు 5వేలకుపైగా స్టేజీకార్యక్రమాలు, అనేక ప్రదర్శనలు ఇచ్చారు.

**సినిమారంగం:** బుల్లితెరపై నటిస్తూ వెండితెరపై నటించే ఆవకాశం దక్కించుకున్నాడు. 2016 నుంచి ఇప్పటి వరకు 40 సినిమాలలో నటించారు. మరో 10సినిమాలు విడుదలకు సిద్దంగా ఉన్నాయి.

**ఉద్యోగం :** తెలంగాణ ఉద్యమంలో జరిగిన దూంధాంలో అనేక ప్రాంతంలో ప్రదర్శలు ఇచ్చి, ఆటాపాటలతో అందరిని అలరించారు. 2014లో తెలంగాణ సాంస్కృతికసారథి ఉద్యోగం పొంది, మహబూబాబాద్ జిల్లాలో పని చేస్తున్నారు.

**సామాజిక సేవ :** నిరుపేద వృద్దులకు దుప్పట్ల పంపిణి, ఆనాథ పిల్లలకు దుస్తువులు, ఆర్థిక సహాయం అందజేశారు. బాలవికాస్ సేవ సంస్థలో 2010 నుంచి 2014 వరకు కోఆర్డినేటర్గా పని చేసి, విద్యావికాసం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**పురస్కారాలు :** 2012లోని రవీంద్రభారతిలో డిప్యూటీ మాజీ సీఎం దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా ఉత్తమ హస్యనటుడిగా అవార్డు అందుకున్నారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం 'జిల్లా కళాకారుడి'గా ఉత్తమ అవార్డు, 2017లోని శిల్పకళవేధికలో కమలహాసన్ చేతుల మీదుగా హాస్యనటుడిగా అవార్డు అందుకున్నారు. 2021లో మహాత్మగాంధీ నేషనల్ అవార్డు, 2022లో 'నటచక్రవర్తి' ఆవార్డు, కళారత్న అవార్డు అందుకున్నారు. 2018లో ఉత్తమ టీవీ కమెడియన్గా మథర్తెరిస్సా అవార్డు, చెందు ఎల్లమ్మ అవార్డుతో పాటు విదేశాల్లో, దిల్లీలో, గుజరాత్లో ఎన్నో అవార్డులు అందుకున్నారు.

# కోటి 30లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం

- రైతుల పరస్పర సహకారంతోనే అభివృద్ధి బాటలో సంఘం..
- ఫంక్షన్ హాల్ టెండర్ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి..
- ఓపెన్ టెండర్ లో 8లక్షల 55వేలకు ఫంక్షన్ హాల్ కైవాసం..



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 28)

సైదాపూర్: వెనకపల్లి విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో దాదాపు ఒక కోటి 30లక్షల రూపాయలతో ఫంక్షన్ హాల్ ను విశాలమైన స్థలంలో అన్ని హంగులతో నిర్మించినట్లు సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు.మంగళవారం నూతనంగా నిర్మిస్తున్న సహకార సంఘం భవనం వద్ద నిర్మించిన ఫంక్షన్ హాల్ కు ఉత్సాహవంతుల నుండి ఓపెన్ టెండర్ నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారం, సమిష్టి కృషితోనే సహకార సంఘం దినదినం అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు.రైతులు సహకార సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని చెప్పారు.ఫంక్షన్ హాల్ ను 8లక్షల55వేలకుసైదాపూర్మండలంనల్లోనితండాకు చెందిన బర్మావత్ యాదగిరి కైవసం చేసుకున్నట్లు తిరుపతిరెడ్డి తెలిపారు.ఈ వేలంపాటలో పాల్గొన్న 19మంది పాల్గొన్నారని అన్నారు.త్వరలోనే సహకార సంఘం నూతన భవనాన్ని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతులమీదుగా పెద్ద ఎత్తున ప్రారంభోత్సవం సభ ఉంటుందని,సంఘ పరిధిలోని రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తిరుపతిరెడ్డి కోరారు.వేలంపాటను కైవాసం చేసుకున్న యాదగిరికి, శ్రీనివాస్ లకు చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి,పాలకవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘము ఉపాధ్యక్షుడు కిషన్ రావు, డైరెక్టర్లు బొమ్మగాని రాజు గౌడ్, గుండేటి జయకృష్ణ, ప్రవీణ్ రావు, ఏలూరి తిరుపతిరెడ్డి, ఏలూరి నర్సిరెడ్డి,చాడ ప్రకాష్ రెడ్డి, ఓలాద్రి మహిపాల్ రెడ్డి, గుగులోతు లక్ష్మి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేశం గౌడ్, ఉడిగే రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు కొండ గణేష్,తడిసిన వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు. అందరి సహకారంతోనే సైదాపూర్ సహకార సంఘం అభివృద్ధి బాటలో నడుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.

# ఇద్దరువ్యక్తులనుమోసగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)

ద్వారకాతిరుమల, జనవరి 28:

ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన కుక్కల నాగమల్లేశ్వరరావు, పాల నాగార్జునఅనేఇరువురు వ్యక్తులను ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బిరుదుగడ్డ బజారయ్య అనే వ్యక్తి 2023వ సంవత్సరం ఆగస్టు నెలలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్లో పైన తెలియజేసిన ఇద్దరి వ్యక్తులకు అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి వారి ఇరువురు వద్ద సుమారు ఐదు లక్షల రూపాయలు తీసుకుని వారికి ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చి వారిని మోసగించినాడనిఫిర్యాదురావడంతో



ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ టి.సుధీర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేసి అనంతరం బిరుదుగడ్డ బజారయ్యను అరెస్టుచేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం బిరుదుగడ్డ




బజారయ్యకు 14 రోజులు జుడీషియల్ కస్టడీ విధించినట్లు ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ టి. సుధీర్ తెలియజేశారు..

# కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డికి గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.28)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ మూడో వార్డ్ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డిని వారి పదవి కాలం ముగిసిన సందర్భంగా గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,బోకే లతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ప్రజా సేవలో ఉంటూ ప్రజల అవసరతలు తీస్తూ మీకు సేవ చేసే భాగ్యం కలిగించిన ఓటర్ మహాశయులకు నా యొక్క ధన్యవాదములు పదవి కాలము ముగిసింది ప్రజా సేవలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు నాయక్,వైస్ ప్రెసిడెంట్ అనుజ,జనరల్ సెక్రెటరీ లక్ష్మ ణ్ నాయక్,వాలు నాయక్,ట్రెజరర్ అనుజ,ఉమ్లా నాయక్ శంకర్,జి.వాలు నాయక్,శాంతి,రజిత,రోజా,అనిత,విజయ,రజిత తదితరులు పాల్గొన్నారు.

# డిండి రజక సంఘం ఆర్థిక సాయం

జనసముద్రం జనవరి 28: డిండి:

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని రజక కుటుంబానికి చెందిన నల్లగంతుల రాములు మంగళవారం మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక రజక సంఘం తరఫున ఆర్థిక సాయంగా 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు నల్లగంతుల పురుషోత్తం మరియు సంఘం సభ్యులు బాలయ్య,నల్లగంతుల వెంకటయ్య,శ్రీను,రాములు, తిరుపతయ్య,నారయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా క్యాలెండర్ లు ఆవిష్కరణ



జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. జనవరి.28

పామర్రు స్థానిక టిడిపి ఆఫీస్ లో గుడివాడ టైమ్స్ మరియు టైమ్స్ పవర్ తెలుగు దినపత్రికల 2025 సంవత్సరముల క్యాలెండర్ లను ఎమ్మెల్యే కుమార్ రాజా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల బ్రదర్స్ మరియు జన సముద్రం రిపోర్టర్ ఆకుల నాగ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# DTF హుజురాబాద్ మండల శాఖ ఎన్నికలు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 28 హుజురాబాద్)

సోమవారం రోజున స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన డి టి ఎఫ్ మండల శాఖ సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడిగా బండ శ్రీనివాస్ జెడ్ పి హెచ్ ఎస్ జూపాక) , ఉపాధ్యక్షులుగా టి . విజయ జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హుజురాబాద్), ఎం .రాజేష్ కుమార్ డి పి ఈ పి చల్పూర్ , ప్రధాన కార్యదర్శిగా బేతి తిరుపతిరెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ పెద్ద పాపయ్యపల్లి), కార్యదర్శులుగా ఎస్.విక్రమ్, ఏ.కరుణశ్రీ, బి.వీరన్న నాయక్, జిల్లా కౌన్సిలర్లుగా పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, శ్రీరామ్ చక్రధర్, అల్లి శ్రీనివాస్, వెంకట్రాజం, ఉయ్యాల శంకర్, చంద్రగిరి మల్లేశం గార్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ముషం సత్య రాజం,





సభ్యులుగా జి.ఆంజనేయులు ఆర్.భాస్కర్ ఎన్నికైనారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి , జిల్లా కౌన్సిలర్ ఏబూషి శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు

# నేడే సింగరాయ జాతర

## -ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ రామ్మూర్తి తాసిల్దార్ సురేఖ



జనసముద్రం న్యూస్, కోహెడ, జనవరి 28 (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల ఎత్తైన గుట్టల్లో కొలువైన ప్రతాపరుద్ర సింగరాయ దేవుని దర్శించే జాతర బుధవారం జరగనున్న నేపథ్యంలో ఆర్డిఓ రామ్మూర్తి తహసిల్దార్ సురేఖలు మంగళవారం సందర్శించారు. ప్రతి సంవత్సరం పుష్య బహుళ అమావాస్య రోజున ఒకరోజు పాటు జరిగే ఈ జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల్లోని సుమారు లక్ష వరకు మంది జనం సందర్శించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జాతర ఏర్పాట్లకు గాను కూరెళ్ళ నుండే జాతర ప్రాంతం వరకు రోడ్డు మార్గాన్ని చదును చేశారు. తంగళ్ళపల్లి నుండి వెళ్లే మరో మార్గం సహితం చదును చేశారు. జాతర జరిగే స్థలంలో చెట్లు ముండ్లకంచెలు లాంటివి లేకుండా ఉండేందుకుగాను ప్రోక్లైన్ సహాయంతో ను చదును చేశారు. మొరం పోసి జాతర స్థలాన్ని చదును చేశారు. అలాగే జాతర జరిగే స్థలం నుండి మరో కిలోమీటర్ దూరంలో రెండు పెద్ద రాతిబండల గుహలో కొలువై ఉన్న ప్రతాపరుద్ర సింగరాయగా కొలిచే శ్రీ లక్ష్మీనరసింహస్వామి అన్ని దర్శించుకునేందుకుగాను భక్తులు వెళ్లే గుట్టల ప్రాంతంలోని స్థలాన్ని చదును చేశారు. పారిశుధ్య కార్మికులతో మరింతగా చదును చేయించాలని ఎంపీడీవో కిష్టయ్య ఆర్డీవో ఆదేశించారు. అలాగే జాతరస్థలములో ఆలయముకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలక్కుండా చూసేందుకు గాను సిద్దిపేట జిల్లా ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయం బంజేరుపల్లి ఈవో శ్రీధర్ రెడ్డి, కూచాద్రి వెంకటేశ్వర స్వామి దేవస్థానం కూచనపల్లి ఈవో వి. శ్రీనివాస్ లో సహితం హాజరై జాతర ప్రాంతాన్ని పరిశీలించారు. రెండు గ్రామాల్లో సరిహద్దు వివాదం ఉన్నందున అధికారుల పర్యవేక్షణలో జాతర ఉత్సవాలు కొనసాగు తాయని జాతర ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు, అలాగే, శాంతి భద్రతల సమస్యల తలెత్తకుండా ఉండేందుకుగాను పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీవో రామ్మూర్తి వివరించారు. వీరి వెంట రెవెన్యూ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పలువురు గ్రామస్తులు వున్నారు.

# ఇన్స్పైర్ ఇండియా 2025 వన్ డే స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్పో





ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 28

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ ఉషోదయ పాఠశాలలో కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెంట్ మరియు యార్లగడ్డ అభిరామ్ మెమోరియల్ గ్రామ సేవ ఆధ్వర్యంలో ఇన్స్పైర్ ఇండియా 2025 వన్ డే స్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూకలలు కనాలి ఆ కలలో నెరవేర్చుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చదవాలని అన్నారు నిద్రలో వచ్చేది కల కాదని మనం పెట్టుకునే కన్నా మనం నిద్రపోకుండా చేయాలనేది అన్నారు అలాంటి కల కోసం కష్టపడాలని అన్నారు భవిష్యత్ తరాలకు బావి భారత పౌరులు మీరని కలాం గారు తన జీవితాన్ని మీకోసం మీ భవిష్యత్తు కోసం అంకితం చేశారని అన్నారు ఎందరో మహానుభావులు వారి యొక్క జీవిత చరిత్రలను తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జి సతీష్ రెడ్డి చైర్మన్ డి ఆర్ డి ఓ రిటైర్డ్, డాక్టర్ శ్రీనివాస్ ఇస్రో డైరెక్టర్ ,కోకిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల ఎమ్మెల్యే (ఐ ఎ ఎస్) కుమార్ దీపక్ ,రాపోలు విష్ణువర్ధన్ రావు స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ, వుదారి చంద్రమోహన్ గౌడ్ డిస్టిక్ ట్రెజరీ, ఏనుగు శ్రీకాంత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ, శరత్ కుమార్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ,4000 మంది విద్యార్థులు,టీచర్లు, కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు

# చాకల్ పల్లి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక





జనసముద్రం న్యూస్ జనవరి 28

చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనయ్య,ఉపాధ్యక్షుడిగా పెంటయ్య,ప్రధాన కార్యదర్శిగా బిచ్చయ్య ను గ్రామ కమిటీ సభ్యుల మరియు చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు పరిగి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలోగ్రామకమిటీ సభ్యులు మాసయ్య,చెన్నయ్య, ఆశాయ్య,భీమయ్య,పెంటయ్య,నర్సింలు,మహేష్,వినోద్,మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి చెన్నయ్య, జోగు శ్రీనయ్య,నర్సింలు,ప్రభు, భరత్, జంగయ్య, యాదయ్య, నర్సింలు, లింగం,గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram